RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in


మేడ్చల్ మల్కాజ్గిరి సంపుటి : 2 సంచిక : 22 గురువారం, ఫిబ్రవరి 15, 2024 పేజీలు : 4

## నిర్మాత బండ్ల గణేశ్‌కు జైలు శిక్ష

హైదరాబాద్: బాకీ విషయంలో చెల్లని చెక్కు ఇచ్చిన కారణంగా సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేశ్ కు ఒంగోలు రెండో అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ పి. భాను సాయి జైలు శిక్ష, జరిమానా విధించారు. జెట్టి వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి బండ్ల గణేశ్ రూ. 95 లక్షలు చెల్లించాల్సి ఉండగా, దానికి సంబంధించిన చెక్ ఇచ్చారు. ఆ చెక్ బ్యాంకులో ఖాతాలో నగదు లేక బౌన్స్ అయింది. దాంతో ఆయన న్యాయ స్థానాన్ని ఆశ్రయించారు. కేసును విచారించిన మెజిస్ట్రేట్ రూ. 95 లక్షలను ఫిర్యాదికి పరిహారంగా చెల్లించాలని తీర్పునిచ్చారు. ఈ తీర్పుపై అప్పీలు చేసుకోడానికి సైతం కోర్టు నెల రోజుల గడువునిచ్చింది.

## ప్రపంచానికి స్వచ్ఛమైన, పారదర్శకమైన, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ప్రభుత్వాలు అవసరం

### యుఎఇలో ప్రధాని మోదీ




డిల్లి (గరుడ వార్త) : దుబయి పాలకుడు మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) యొక్క ఉపాధ్యక్షుడు, ప్రధాని, రక్షణ మంత్రి అయినటువంటి శేఖ్ మొహమ్మద్ బిన్ రాశిద్ అల్ మక్తూమ్ ఆహ్వానాన్ని అందుకొని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దుబయి లో జరిగిన వరల్డ్ గవర్నమెంట్స్ సమిట్ లో గౌరవ అతిథిగా పాల్గొన్నారు. భావి ప్రభుత్వాలకు రూపురేఖలను కల్పించడం అనే ఇతివృత్తాన్ని గురించి ఆయన విశిష్ట కీలకోపన్యాన్ని ఇచ్చారు. ప్రధాన మంత్రి 2018 సంవత్సరంలో జరిగిన వరల్డ్ గవర్నమెంట్స్ సమిట్ లో కూడా గౌరవ అతిథి గా పాల్గొన్నారు. ఈ శిఖర సమ్మేళనంలో ఈసారి 10 మంది అధ్యక్షులు, 10 మంది ప్రధాన మంత్రులు సహా, 20 మంది ప్రపంచ నేతలు పాలుపంచుకొన్నారు. 120 కి పైగా దేశాల ప్రభుత్వాలు మరియు ప్రతినిధులు ఈ ప్రపంచ సభలో ప్రాతినిధ్యం కలిగి ఉన్నాయి. ప్రధాన మంత్రి తన ప్రసంగం లో పాలన తాలూకు స్వభావం మారుతూ ఉన్న విషయమై తన అభిప్రాయాలను వెల్లడించారు. "కనీస స్థాయి ప్రభుత్వం, గరిష్ఠ స్థాయి పాలన" అనే సూత్రం పై ఆధారపడి, భారతదేశంలో పరివర్తన ప్రధానమైన సంస్కరణలు అమలవుతున్నాయని ఆయన ప్రముఖంగా పేర్కొన్నారు. సంక్షేమాన్ని, అన్ని వర్గాల ప్రజల ను కలుపుకొని పోవడాన్ని, స్థిరత్వాన్ని పెంపొందింప చేయడం కోసం డిజిటల్ సాంకేతికతను దేశం ఏ విధంగా ఉపయోగించుకొన్దీ ఆయన వివరిస్తూ, పాలనలో మానవ కేంద్రిత వైఖరి ఎంతైనా అవసరమని పిలుపునిచ్చారు. అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు సాగిపోయేటటు వంటి ఒక సమాజాన్ని ఆవిష్కరించడం కోసం ప్రజల భాగస్వామ్యం వరుసలో నిలబడిన ఆఖరు వ్యక్తి కి సైతం ప్రభుత్వ పథకాల తాలూకు ప్రయోజనాల అందేలా, అదేవిదంగా మహిళల నాయకత్వంలో అభివృద్ధి సాధన అనే అంశాలపై భారతదేశం శ్రద్ధ వహిస్తోందని కూడా ఆయన స్పష్టం చేశారు. కిందటి సంవత్సరం లో జి-20 కి అధ్యక్ష బాధ్యత ను నిర్వర్తించిన భారతదేశం, ఆ క్రమం లో పోషించిన నాయకత్వ పాత్ర ను గురించి ప్రధాన మంత్రి సభ లో సుదీర్ఘం గా వివరించారు. ఈ సందర్భం లో వికాస శీల దేశాలు (గ్లోబల్ సౌథ్) ఎదుర్కొంటున్న అభివృద్ధి పరమైన సమస్యల ను ప్రపంచ రంగస్థలం మీదకు తీసుకు రావడం లో భారతదేశం ఏఏ ప్రయాసలు చేసిందీ ఆయన వివరించారు. బహుళ పక్ష సంస్థల ను సంస్కరించవలసి ఒదేనని ఆయన పిలుపును ఇస్తూ, వికాస శీల దేశాల కు నిర్ణయాల ను తీసుకోవడం లో ఇప్పటికంటే ఎక్కువ ప్రాధాన్యం దక్కాలని కోరారు. భారతదేశం ఒక "విశ్వ బంధు" రూపం లో ప్రపంచ పురోగతికి తన వంతు కృషి ని కొనసాగిస్తుంది అని ప్రధాని నొక్కి చెప్పారు.

## పదేళ్లు నేనే సిఎం...

### కెసిఆర్ ఎలా వస్తారో చూస్తా!



హైదరాబాద్ : నిరుద్యోగ యువకుల సమస్యలు పరిష్కరించేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పదేళ్లు ఈ బాధ్యతలోనే ఉండి మీ కోసం 24 గంటలు కష్టపడి పనిచేస్తానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్తగా ఎన్నికైన 13,444 మంది కానిస్టేబుల్ అభ్యర్థులకు బుధవారం ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందించారు. ఈ వేదికగా చెబుతున్నా.. 'మీ రేవంతన్నగా నిరుద్యోగ యువకులకు నేను అండగా ఉంటా. ఈ ప్రభుత్వం మీది. ఇది పేదల ప్రభుత్వం. ప్రజా ప్రభుత్వం. ఆనాటి ప్రభుత్వం వేసిన చిక్కుముడులను ఒక్కొక్కటిగా తొలగించుకుంటూ ముందుకు వెళుతున్నాం. నర్సింగ్ ఆఫీసర్స్, సింగరేణి ఉద్యోగాల్లో చిక్కుముడులు విప్పి నియామకాలు పూర్తి చేసాం. మాట ఇచ్చినట్టుగానే 15 రోజుల్లో కానిస్టేబుల్స్‌కు నియామకపత్రాలు అందిస్తున్నా'మన్నారు. కెసిఆర్ తన బంధువులకు, కుటుంబ సభ్యులకు పదవులు లేకపోతే వంద రోజులు కూడా ఆగలేకపోయారని, కానీ కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న నిరుద్యోగుల గురించి ఆలోచించ లేదని సిఎం రేవంత్ అన్నారు. 'తెలంగాణను కబళించడానికి గంజాయి, డ్రగ్స్ ముఠాలు తిరుగుతున్నాయి. ఈ రాష్ట్రంలో గంజాయి మొక్కలు ఉండొద్దు. నిరుద్యోగ యువకులారా ఈ రాష్ట్రం మీదే. ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న మీరు, మీకోసం పని చేయడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మీరు ఆశీర్వదిస్తే మరో పదేళ్లు ఇందిరమ్మ రాజ్యం ఉంటుంది. కెసిఆర్ మళ్లీ మేమే అధికారంలోకి వస్తాం అంటున్నారు. ఎలా వస్తారో నేనూ చూస్తా.' అని సవాల్ విసిరారు. గత బిఆర్ఎస్ హయాంలో ఏప్రిల్ 2022లో నోటిఫికేషన్ వస్తే 22 నెలలుగా ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని సిఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కో సమస్యను అధిగమిస్తూ ఉద్యోగాలు కల్పిస్తున్నామని వివరించారు. 'టిఎస్‌పిఎస్‌సి ని ప్రక్షాళన చేశాం. రాబోయే రోజుల్లో 2 లక్షల ఉద్యోగాలు కల్పించే బాధ్యత మాది. బిఆర్ఎస్ పాలనలో యువతకు తీవ్ర అన్యాయం జరిగింది.' అని వెల్లడించారు.

#### నల్గొండ సభలో కెసిఆర్ వ్యాఖ్యలపై రేవంత్ కౌంటర్


నల్గొండ సభలో మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ వ్యాఖ్యలపై సిఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. పాలిచ్చె బర్రెను ఇంటికి పంపి దున్నపోతును తెచ్చుకున్నారని కెసిఆర్ అన్నారని, అయితే, కంచర గాడిదను ఇంటికి పంపి.. రేసు గుర్రాన్ని తెచ్చుకున్నారని గురువారం అసెంబ్లీలో ఓ అటెండర్ తనకు చెప్పినట్లు సిఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. 'స్వరాష్ట్రం వచ్చాక బాధలు తీరుతాయని నిరుద్యోగులు ఆశించారు. అయితే, కెసిఆర్ పాలనలో వారి ఆశలు అడియాశలయ్యాయి. ఉద్యోగాల భర్తీపై అధికారులతో సమీక్షించి అన్ని ఆటంకాలు తొలగించాం. నియామక పత్రాలు ఇంటికే పంపొచ్చు కదా? అని హరీష్ రావు అంటున్నారు. ఉద్యోగాలు పొందిన మీ కళ్లలో ఆనందం చూస్తేనే నాకు నిద్ర పడుతుంది. మీ ఆనందాన్ని మేమూ పంచుకుంటాం. కుటుంబ సభ్యులకే కెసిఆర్ పదవులు, ఉద్యోగాలు ఇచ్చారు.

## రైతులతో మరోసారి చర్చలకు కేంద్రం రెడీ




ఢిల్లీ: తన డిమాండ్లను పరిష్కరించాలని రైతులు 'ఢిల్లీ చలో' కార్యక్రమం చేపట్టడంతో వారితో మాట్లాడేందుకు కేంద్రం ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి అర్జున్ ముండా తెలిపారు. రైతులు పంజాబ్ నుంచి హర్యానాలోకి ప్రవేశించేటప్పుడు వారిపై పోలీసులు టియర్ గ్యాస్, బాష్పవాయువు ప్రయోగించారు. రైతులతో చర్చలకు అనువైన వాతావరణం కల్పించాలని రైతు సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నామని, రైతులు ఆందోళన చేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని రైతుల సంఘాలకు మంత్రి సూచించారు. కేంద్రంతో గొడవ చేయడానికి తాము రాలేదని, రైతు సంఘం నాయకుడు సర్వాణ్ సింగ్ పంథేర్ తెలిపారు. ఢిల్లీ చలో కార్యక్రమం పేరిట రైతులపై తప్పుడు అభిప్రయాలు కలుగజేస్తున్నారని మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీ పెద్ద మనసు చేసుకోని మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆహ్వానంపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గాయపడిన రైతులతో ఫోన్‌లో మాట్లాడినట్టు తెలిపారు. రైతులపై పోలీసులు దాడిని ఖండిస్తున్నామని రాహుల్ తెలిపారన్నారు. మద్దతు ధర విషయంలో రైతులకు కాంగ్రెస్ పూర్తిగా మద్దతు ఇస్తుందని చెప్పారు. గతంలో మద్దతు ధర ఉత్పత్తి కంటే 50 శాతం ఎక్కువగా ఉండాలని కమిటీ సిపార్సు చేయడంతో అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం తిరస్కరించిన విషయాన్ని బిజెపి సభ్యుడు ప్రకాశ్ జావదేకర్ గుర్తు చేశారు. దీనికి సంబంధించిన లేఖను కూడా బయటపెట్టారు.

## బీజేపీ శాసనసభాపక్ష నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి



హైదరాబాద్ : భారతీయ జనతా పార్టీ శాసనసభాపక్ష నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి నియామకం అయ్యారు. మహేశ్వర్ రెడ్డిని బీజేఎల్‌పీ నేతగా నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. బీజేఎల్‌పీ ఉపనేతలుగా పాయల్ శంకర్, వెంకటరమణారెడ్డి నియామకం అయ్యారు. శాసనమండలి పక్షనేతగా ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి నియామకం అయ్యారు. మహేశ్వర్ రెడ్డి నిర్మల్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన సంగతి తెలిసిందే. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా 4 స్థానాల్లో బీజేపీ విజయం సాధించడంతో ఆ జిల్లాకు చెందిన మహేశ్వర్ రెడ్డికే బీజేఎల్పీ నేతగా ఎక్కువ అవకాశాలున్నాయని గతంలో వార్తలు వచ్చిన విషయం విదితమే. మహేశ్వర్ రెడ్డి 2009లో ప్రజారాజ్యం తరపున పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలల ముందే మహేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి బీజేపీలో చేరారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 8 స్థానాల్లో విజయం సాధించింది. ఇందులో గోషామహల్ నుంచి రాజాసింగ్ హ్యాట్రిక్ విజయం సాధించగా.. ఆదిలాబాద్ నుంచి పాయల్ శంకర్, సిర్పూర్ కాగజ్‌నగర్ నుంచి పాల్వాయి హరీష్‌బాబు, నిర్మల్ నుంచి ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ముథోల్ నుంచి రామారావు పటేల్, నిజామాబాద్ అర్బన్ నుంచి ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, ఆర్మూర్ నుంచి రాకేశ్ రెడ్డి, కామారెడ్డి నుంచి కాటిపల్లి వెంకటరమణా రెడ్డి గెలిచారు. ఇందులో రాజాసింగ్, మహేశ్వర్ రెడ్డి మినహా మిగతా వారందరూ ఫస్ట్ టైం ఎమ్మెల్యేలే.




## రాజ్యసభకు రేణుక చౌదరి, అనిల్ కుమార్ యాదవ్

హైదరాబాద్: తెలంగాణ నుంచి ఇద్దరు కాంగ్రెస్ నేతలను రాజ్యసభకు పంపాలని పార్టీ అధిష్ఠానం నిర్ణయించింది. సీనియర్ నాయకురాలు, మాజీ ఎంపీ రేణుక చౌదరిని, యువ నేత అనిల్ కుమార్ యాదవ్ ను రాజ్యసభకు కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది.

అనిల్ ప్రస్తుతం సికింద్రాబాద్ డిసిసి అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. కర్నాటక నుంచి అజయ్ మాకెన్, చంద్రశేఖర్, హుస్సేన్ లను, మధ్యప్రదేశ్ నుంచి అశోక్ సింగ్ ను పార్టీ అధిష్ఠానం ఎంపిక చేసింది. ఈ మేరకు అభ్యర్థులు గురువారం తమ నామినేషన్లు దాఖలు చేస్తారు.

## రాజ్యసభ ఎన్నికలకు... టిడిపి దూరం



హైదరాబాద్: రాజ్యసభ ఎన్నికలకు టిడిపి దూరంగా ఉండనున్నట్లు టిడిపి అధినేత చంద్రబాబు తేల్చి చెప్పారు. ఉండవల్లిలోని నివాసంలో ఆయన పార్టీ ముఖ్య నేతలతో సమావేశమైన సందర్భంగా ఈ విషయాన్ని స్పష్టం చేశారు. చంద్రబాబు నిర్ణయంతో టిడిపి రాజ్యసభ ఎన్నికలకు దూరంగా ఉండనున్నదని స్పష్టమైంది. ప్రస్తుతం రాజ్యసభలో టిడిపికి ఒకే ఒక సభ్యుడు ఉన్నారు. ఆయన పదవీ కాలం సైతం త్వరలో ముగియనున్నది. టిడిపి రాజ్యసభ ఎన్నికలో పోటీ చేయకపోతే రాజ్యసభలో టిడిపికి ప్రాతినిధ్యమే లేకుండా పోతుంది. ప్రస్తుతం టిడిపికి అసెంబ్లీలో బలం 18కి పరిమితమైంది. రాజ్యసభ స్థానాన్ని గెలవాలంటే టిడిపి 41 మంది శాసన సభ్యుల మద్దతు కావాలి. ప్రస్తుత లెక్కల ప్రకారం చూస్తే టిడిపికి ఒక్క స్థానం కూడా దక్కే అవకాశం లేదు. పోటీకి దిగి అవమానం పొందడం ఎందుకన్న భావనతోనే టిడిపి రాజ్యసభ స్థానానికి పోటీపడడం లేదని స్పష్టమైంది. ఎగువ సభలో ఇక టిడిపికి చోటే ఉండకపోవచ్చని తెలుస్తోంది. నామినేషన్ల చివరి తేదీ ఫిబ్రవరి 15, నామినేషన్ల పరిశీలన ఫిబ్రవరి 16న పూర్తవుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు ఫిబ్రవరి 20 అని ఎన్నికల సంఘం ప్రకటించింది. ఫిబ్రవరి 27న ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇదిలావుండగా వైసిపి అభ్యర్థులు మినహా ఇంకెవరు నామినేషన్లు దాఖలు చేయకపోతే వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశాలున్నాయి. కాగా రాజ్యసభ ఎన్నికల్లో పోటీచేసి పరాభవం పాలయ్యే కన్నా దూరంగా ఉండటమే మేలని చంద్రబాబు అభిప్రాయపడుతున్నట్లు తెలిసింది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గణనీయ స్థానాలు గెలుచుకుని మళ్లీ రాజ్యసభలో అడుగు పెడదాం అంటూ ఆయన పార్టీ సభ్యులకు నచ్చచెబుతున్నట్లు తెలిసింది.

## ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఆరోసారి ఈడీ సమన్లు



న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) చీఫ్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) బుధవారం మరోసారి సమన్లు జారీ చేసింది. మద్యం పాలసీ కేసులో ఆరోసారి సమన్లు పంపింది. ఫిబ్రవరి 19న తమ కార్యాలయంలో హాజరు కావాలని అందులో పేర్కొంది. అయితే తనను అరెస్ట్ చేయడానికి చట్టవిరుద్ధ ప్రయత్నాలు జరుగుతున్నాయని అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. ఎన్నికల్లో ప్రచారం చేయకుండా తనను నిరోధించే లక్ష్యంగా ఈడీ సమన్లు జారీ చేస్తున్నదని విమర్శించారు. ఈడీ జారీ చేసిన ఐదు సమన్లకు ఆయన స్పందించలేదు. ఈ నేపథ్యంలో అరవింద్ కేజ్రీవాల్‌ను ప్రశ్నించేందుకు ఈడీ తాజాగా ఆరోసారి సమన్లు జారీ చేసింది. కాగా, సీఎం అరవింద్ కేజ్రీవాల్ తమ సమన్లకు స్పందించక పోవడంపై ఫిబ్రవరి 3న రోస్ అవెన్యూ కోర్టులో ఈడీ ఫిర్యాదు చేసింది. విచారణ జరిపిన కోర్టు, ఎవరినైనా ప్రశ్నించేందుకు సమన్లు జారీ చేసే అధికారం ఈడీకి ఉందని తెలిపింది.

## సంపాదకీయం

### పరాకాష్ఠకు నిరుద్యోగం....!

ప్రపంచంలో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నా ఉరుముతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సఫలం కాలేకపోతున్నాయి. 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం సాధించి వందేళ్లు పూర్తవుతాయి. స్వతంత్ర భారతం అనేక రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించినా భారత్‌లో తయారీ వంటి ఆకర్షణీయ నినాదాలిస్తున్నా తదనుగుణంగా ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో ముఖ్యంగా తయారీ రంగంలో మేటిగా నిలవలేక ఇంకా అనేక వస్తువులను చైనా తదితర దేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఫలితంగా కోట్లాది మందికి ఉద్యోగ, ఉపాధి కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ప్రస్తుతం 5 వ స్థానంలో వున్న ఆర్థిక వ్యవస్థను వచ్చే 24 ఏళ్లలో అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా ప్రపంచంలో 3 వ స్థానానికి చేర్చడమే లక్ష్యంగా సంకల్పం చెప్పుకొని ఆ దిశగా కొన్ని చర్యలు చేపట్టారు. అయితే ఇవి లక్ష్య సాధనకు ఏ మేరకు ఉపకరిస్తాయనేదే ప్రశ్న. నిరుద్యోగ సమస్య తీవ్రత దృష్ట్యా పాలస్తీనా వివాదంలో ఇస్లామిక్ దేశాలతో పోరాడుతున్న ఇజ్రాయెల్ దేశంలో వివిధ రంగాలలో ముఖ్యంగా నిర్మాణ రంగంలోకి పని చేయడానికి భారత యువత ఎగబడటం చూస్తే నిరుద్యోగ పరిస్థితి తీవ్రత అర్థమవుతుంది. ఇజ్రాయెల్ నిర్మాణ రంగంలో పని చేయడానికి 10 వేల మందికి పైగా ప్లంబర్లు, ఎలక్ట్రిషియన్లు, కార్పెంటర్లు, పెయింటర్ల వంటి వివిధ వృత్తులవారు అవసరం కాగా, ఆ పనుల్లో చేరడానికి తొలుత 25 కోట్ల జనాభా గల అతి పెద్ద రాష్ట్రం యుపి, హర్యానా యువకులు ఎగబడ్డారు. కాగా ఇజ్రాయెల్‌తో స్నేహ సుహృద్భావ సంబంధాలు నెరపుతున్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం చొరవ తీసుకుని బిజెపి ఏలుబడిలోని యుపి, హర్యానాలో కార్మికుల రిక్రూట్‌మెంట్‌లో ఇజ్రాయెల్‌కు తమ సహకారాన్ని అందించింది. పాలస్తీనా సంఘర్షణలో ఇస్లామిక్ దేశాలు, ఇజ్రాయెల్ పరస్పరం బాంబు, క్షిపణి దాడులకు దిగడంతో అక్కడ భీతావహ పరిస్థితులు నెలకొన్నా అక్కడ పని చేయడానికి మన నిరుద్యోగ యువత పోటీపడుతున్నది. ఒక్కో ఉద్యోగికి నెలకు రూ. 1.40 లక్షల జీతం, రూ. 4 వేల వరకు బోనస్ ఇస్తామని ప్రకటించడంతో ఎంపిక జరుగుతున్న చోట్ల తొక్కిసలాట జరుగుతున్నది. ఆకలితో మరణించడం కంటే పనిచేస్తూ ప్రాణాలు పోగొట్టుకోవడానికి యువత సిద్ధపడటం నిరుద్యోగ తీవ్రతకు నిదర్శనం. వివిధ దేశాలలో నైపుణ్యం, పాక్షిక నైపుణ్యం గల కార్మికులకు మెరుగైన ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉండటంతో బతుకు కోసం ఆ దేశాలకు తరలి వెళ్ళడానికి యువత పోటీపడుతున్నారు. ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ తదితర రాష్ట్రాలకు చెందిన వేలాది మంది కార్మికులు గల్ఫ్, తదితర దేశాలలో పని చేస్తూ తమ కుటుంబాలకు వేల కోట్ల రూపాయలు పంపి ఆదుకుంటున్నారు. దేశంలో తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలులేకే యువత విదేశాల బాట పడుతున్నారు. తాము అధికారంలోకి వస్తే ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని 2014లో అధికారంలోకి రావడానికి ముందు బిజెపి తమ ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేసింది. అయితే వాస్తవంగా జరిగింది వేరు. దేశంలో తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక కన్సల్టెన్సీలకు వేల కొద్దీ డబ్బు చెల్లించి మన యువత విదేశాలకు తరలి వెళుతున్నారు. ధనదాహంతో కొన్ని కన్సల్టెన్సీలు అవకాశాలు లేని దేశాలకు కూడా యువతను పంపడం, అక్కడికి చేరాక వారు అష్టకష్టాలు పడటం తెలిసిందే.

కెనడా, అమెరికా వంటి దేశాలకు వెళ్లినవారికి సైతం తగిన ఉద్యోగాలు లభించక అర్ధాకలితో అలమటిస్తూ, అప్పుల పాలై మళ్లీ స్వస్థలాలకు తిరిగి వస్తున్నవారు గణనీయంగా ఉన్నారు. 2022 అక్టోబర్ -2023 సెప్టెంబర్ మధ్య అమెరికాలో అక్రమంగా ప్రవేశించిన 96,917 మందిని గుర్తించి పట్టుకున్నట్లు అమెరికన్ కస్టమ్స్, సరిహద్దు భద్రతాదళం గణాంకాలు ఘోషిస్తున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతున్నట్లు ప్రభుత్వాలు చెబుతున్నా ఇది ఉద్యోగ, ఉపాధి కల్పించలేని అభివృద్ధిగా మిగిలిపోతున్నది. 2024- 25లో మన దేశం 7.3% అభివృద్ధి సాధించగలదని ఇటీవల తాత్కాలిక బడ్జెట్ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. కోట్లాది యువతకు, శ్రామికులకు ఉద్యోగ, జీవనోపాధి అవకాశాలు కల్పించలేనిదిగా నిలవనుంది. నిరుపేదలు ఏ పని దొరికితే ఆ పనికి వెళుతూ జీవితాలు వెళ్ళదీస్తున్నారు. చదువుకున్న నిరుద్యోగ యువత మాత్రం తమ అర్హతలకు అనుగుణమైన ఉద్యోగాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. పనిచేసే వయసు గల యువతకు తగిన ఉపాధి అవకాశాలు లభించకపోతే అది వారిలో నైరాశ్యానికి , అశాంతికి దారితీసే ప్రమాదముంది. భారత ప్రభుత్వం రెండేళ్ల క్రితం సైన్యంలో చేరదలచిన యువతకు అగ్నిపథ్ పథకాన్ని ప్రకటించగా వేలాది మంది యువత ముందుకొచ్చారు. మామూలు సైన్యంలో ఇచ్చే జీత భత్యాలు, పింఛను వీరికిరావు.

## తూముకుంట మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా వెంకట గోపాల్



**శామీర్ పేట, (గరుడ వార్త) :** శామీర్ పేట మండలం తూముకుంట మున్సిపల్ కమిషనర్ గా వెంకట గోపాల్ బాధ్యతలను స్వీకరించారు. వెంకట గోపాల్ గతంలో నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ గా పనిచేసి బదిలీపై తూముకుంట మున్సిపల్ కమిషనర్ గా నియమితులయ్యారు. తూముకుంట మున్సిపల్ కమిషనర్ గా పని చేసిన జైతురామ్ నాయక్ బదిలీపై నర్సాపూర్ మున్సిపల్ కు వెళ్లారు. తూముకుంట కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన వెంకట గోపాల్ కు మున్సిపల్ మేనేజర్ శ్రావణ్ కుమార్, సిబ్బంది పుష్పగుచ్చాలనిచ్చి అభినందనలు తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చు - మేడ్చల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ హనుమాన్ గౌడ్



**శామీర్ పేట, (గరుడ వార్త) :** ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని మేడ్చల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ హనుమాన్ గౌడ్ తెలిపారు.

మండల కేంద్రం శామీర్ పేట పరిధిలోని సెలబ్రిటీ రిసార్ట్స్లో బుధవారం వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ హనుమాన్ గౌడ్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలన్నారు. వెనకాల కూర్చున్న వారు సైతం హెల్మెట్ ధరించాలని తెలిపారు. వాహనాలు నడిపేవారు సీటు బెల్టు ధరించాలని చెప్పారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపితే వారికి జరిమానా విధించడంతో పాటు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఎస్సై శ్రీకాంత్ రెడ్డి పలు విషయాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, వాహనదారులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై, నదీ జలాలపై

# మేం చర్చకు సిద్ధం

హైదరాబాద్ : అసెంబ్లీ సమావేశాల్లో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య బుధవారం వాడీ వేడీ వాదనలు జరిగాయి. ఇరిగేషన్ పై చర్చ సందర్భంగా సిఎం అభ్యంతర కర భాష వాడుతున్నారంటూ బిఆర్ఎస్ నేతలు లేవనెత్తగా సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మంగళవారం నల్గొండ సభలో మాజీ సిఎం కెసిఆర్ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి అలాంటి భాష వాడొచ్చా అంటూ ప్రశ్నిం చారు. ఓ సీఎంను పట్టుకుని 'ఏం పీకనీకి పోయారా.?' అని అంటారా అంటూ నిలదీశారు. ఇదేనా తెలంగాణ సంప్రదాయం, ఇది పద్ధతా.? అని మండిపడ్డారు. తెలంగాణ సమాజం పట్ల, రైతుల పట్ల గౌరవం ఉంటే ప్రధాన ప్రతిపక్షం మేడిగడ్డకు వచ్చేదన్నారు. మేడిగడ్డ కుంగిపోతే నీరు నింపడానికి అవకాశం ఉందా అని గత ప్రభుత్వాన్ని నిలదీశారు. సాగునీటిపారుదల శాఖ కోసం పని చేసిన కెసిఆర్, హరీశ్‌రావుకు పెత్తనం ఇస్తామని తెలిపారు. మేడిగడ్డలో నీరు నింపడం, అన్నారం, సుందిళ్లకు నీళ్లు ఎత్తిపోసే బాధ్యతను అప్పగిస్తామని చెప్పారు. మేడిగడ్డ కుంగి, కుప్పకూలుతుంటే నీరు నింపడం ఎలా సాధ్యమని మండిపడ్డారు. కాళేశ్వరం మొత్తం దెబ్బతిని రూ.94 వేల కోట్ల ప్రజా ధనం వృథా అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. 'పదే పదే బిఆర్ఎస్ నేతలు భాష గురించి మాట్లాడుతున్నారు. మాజీ సిఎం నల్లగొండలో మాట్లాడిన భాషపై చర్చి ద్దామా?. చర్చకు సిద్ధమైతే మీ సభాపక్ష నేతను అసెంబ్లీకి రమ్మనండి. కాళేశ్వరంపై, నదీ జలాలపై చర్చకు మేం సిద్ధం.' అని స్పష్టం చేశారు. బొక్కబోర్లా పడ్డ బిఆర్ఎస్‌కు బుద్ధి రాలేదని, కెసిఆర్ అనే పాము మొన్నటి ఎన్నికల్లోనే చచ్చిపోయిందని, చచ్చిన పామును చంపాల్సిన అవసరం ఎవరికి ఉంటుందని ప్రశ్నించారు. 'ఇప్పటికే తెలంగాణ ప్రజలు కెసిఆర్ ఫ్యాంట్ ఊడదీశారు. ఇప్పుడు చొక్కా లాగుతారు. మేడిగడ్డ, కాళేశ్వరంపై చర్చకు సిద్ధంగా ఉన్నాం. మేడిగడ్డలో కూలింది రెండు పిల్లర్లే అయితే వాటి మీదైనా మాట్లాడేందుకు కెసిఆర్ సభకు రావాలి. గురువారం సాయంత్రం వరకైనా కెసిఆర్ సభకు వస్తే చర్చిద్దాం. అవసరమైతే సాగునీటి ప్రాజెక్టులపైనా శ్వేతపత్రం విడుదల చేస్తాం. ప్రతిపక్ష నాయకుడిని సభకు రమ్మనండి. అవినీతి బయటపడుతుందనే సభకు రాకుండా పారిపోయారు.' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సభలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం నెలకొంది. ఈ క్రమంలో సిఎం రేవంత్ వ్యాఖ్యలపై బిఆర్ఎస్ నేతలు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఆయన భాష సరికాదంటూ సిఎం తీరను నిరసిస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు.

**అధికారం నుంచి ప్రతిపక్షంలోకి మారినా బిఆర్ఎస్ నేతల బుద్ధి మారలేదు : రాజగోపాల్ రెడ్డి ఆరోపణ**

అధికారం నుంచి ప్రతిపక్షంలోకి మారినా సదురు నాయకులకు బుద్ధి మారలేదని రాజగోపాల్‌రెడ్డి ఆరోపించారు. బలహీన వర్గాలకు చెందిన మంత్రి మాట్లాడితే కెటిఆర్ కూర్చోమని అన్నారని మండిపడ్డారు. మార్పు కోసమే ప్రజలు ప్రతిపక్ష హోదా కల్పించారని రాజగోపాల్‌రెడ్డి ఎద్దేవా చేశారు. అయితే, కృష్ణా, గోదావరి జలాలపై మాట్లాడేందుకు బిఆర్ఎస్‌కు ఆసక్తి లేదని, అందుకే సభ నుంచి వెళ్లిపోయారంటూ కాంగ్రెస్ సభ్యులు అన్నారు.

**సభ్యులందర్నీ ఒకేలా చూడాలన్న కెటిఆర్**

కడియం శ్రీహరిపై రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తొలగించాలి




అంతకు ముందు కడియం శ్రీహరిపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు రికార్డు నుంచి తొలగించాలని కెటిఆర్ అన్నారు. వాళ్లు 64 మంది ఉన్నారని, తాము 39 మంది ఉన్నామని అధికార పక్షం అడిగిన వెంటనే మైక్ కట్ చేయడం సరికాదన్నారు. కెసిఆర్‌పై కోపంతో రైతులను ఇబ్బంది పెట్టవద్దని ప్రభుత్వాన్ని కోరారు. సభ్యులందరినీ ఒకేలా చూడాలని స్పీకర్‌ను ఉద్దేశించి అన్నారు.

**కృష్ణా, గోదావరి జలాలపై శ్వేతపత్రంపై చర్చకు సిద్ధం : కడియం శ్రీహరి**

అటు, కృష్ణా, గోదావరి జలాలపై శ్వేతపత్రంపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, సిఎం రేవంత్ వాడే భాష పైనే తమకు అభ్యంతరం ఉందని బిఆర్ఎస్ ఎంఎల్ఎ కడియం శ్రీహరి అన్నారు. 'రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్ని విషయాలైనా మాట్లాడవచ్చు. సిఎంగా తెలంగాణ ప్రజల ప్రతినిధిగా నిండు సభలో సహనం కోల్పోతే ఎలా.?. సీఎం వాడరాని భాష వాడితే సరికాదు.' అంటూ పేర్కొన్నారు. ఈ క్రమంలో సభలో తీవ్ర గందరగోళం నెలకొని తీవ్ర వాదోపవాదనలకు దారి తీసింది.

కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం గోరంతను కొండంత చేయొద్దని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హితవు పలికారు. ఓట్ ఆన్ బడ్జెట్‌పై అసెంబ్లీలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా అనేక రిజర్వాయర్లు వచ్చాయి. దానికి అనుబంధంగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించుకున్నాం. నీటి నిల్వ నిల్వ సామర్థ్యం పెరిగిందని పేర్కొన్నారు. కాళేశ్వరం జలాలతో తెలంగాణలో పెద్ద ఎత్తున పంటలు పండుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉందని చెప్పారు. మేడిగడ్డ పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మేడిగడ్డపై ప్రభుత్వం పూర్తి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ బ్యారేజీని వెంటనే రిపేరు చేయాలన్నారు. ఏవైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే మరమ్మతులు చేసుకోవాలేగానే ప్రాజెక్టే సరి కాదన్నట్లు మాట్లాడటం సరికాదన్నారు.

## శామీర్ పేట నూతన ఎంపీడీవోగా మమతబాయి



**శామీర్ పేట, (గరుడ వార్త) :** ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని నూతన శామీర్పేట ఎంపీడీవో మమతా భాయ్ తెలిపారు. శామీర్ పేట మండల పరిషత్ నూతన ఎంపీడీవో గా మమతబాయి బుధవారం బాధ్యతలను చేపట్టారు. శామీర్ పేట ఎంపీడీవో గా పని చేసిన వాని బదిలీపై రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం పరిషత్ ఎంపీడీవో గా వెళ్లారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎంపీడీవో మమతబాయి మాట్లాడుతూ... ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పౌర సంబంధాల అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అరుంధతి



**జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజ్గిరి (గరుడ వార్త) :** బుధవారం యు.అరుంధతి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పౌర సంబంధాల అధికారిగా బాధ్యతలు స్వీకరించి మర్యాద పూర్వకంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ను కలిశారు. గతంలో వీరు హైదరాబాద్ జిల్లాలో అదనపు పౌర సంబంధాల అధికారిగా విధులు నిర్వహించారు.

## దైవచింతన మనిషిలో మరింత క్రమశిక్షణను పెంపొందిస్తుంది

### ఘనంగా వసంత పంచమి వేడుకలు...



**శామీర్ పేట, (గరుడ వార్త) :** దైవచింతన మనిషిలో క్రమశిక్షణను మరింత పెంపొందిస్తుంది అందులో భాగంగానే వసంత పంచమి పురస్కరించుకొని బుధవారం విద్యాలయంలో సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. షామీర్పేట మండలం మజీద్ పూర్ గ్రామ పరిధిలోని దక్ష స్కూల్లో ప్రత్యేక పూజలను చేశారు. చిన్నారులతో పలు సరస్వతి అమ్మవారి వేషధారణలు వేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మజీద్ పూర్ కు చెందిన రక్షిత అనే చిన్నారికి సరస్వతి వేషధారణ తో అందర్నీ ఆకట్టుకుంది.



# మనీలాండరింగ్ కేసు: ఫరూక్ అబ్దుల్లాకు ఈడీ సమన్లు



న్యూఢిల్లీ: నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లాకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాజాగా సమన్లు జారీ చేసింది. జమ్మూకశ్మీర్ క్రికెట్ అసోసియేషన్‌కు సంబంధించి నిధుల దుర్వినియోగం కేసులో విచారించేందుకు ఈడీ సోమవారం సమన్లు ఇచ్చింది. తమ ముందు విచారణకు హాజరు కావాలని పేర్కొంది. గత నెల జనవరి 11న కూడా ఈడీ ఫరూక్ అబ్దుల్లాకు సమన్లు జారీ చేయటం గమనార్హం. దేశంలో పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఫరూక్ అబ్దుల్లాకు రెండో సారి ఈడీ సమన్లు రావటంపై పార్టీ కార్యకర్తల్లో తీవ్ర చర్చ జరగటం గమనార్హం. ఇక.. 2004 నుంచి 2009 వరకు జమ్మూకశ్మీర్ క్రికెట్ అసోసియేషన్‌కు సంబంధించి నిధులు పక్కదారి పట్టాయని ఫరూక్ అబ్దుల్లాపై ఆరోపణలు పెద్ద ఎత్తున వ్యాపించాయి. ఈ క్రమంలో సీబీఐ రంగంలోకి దిగి.. ఆయనపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టి ఛార్జిషీట్ దాఖలు చేసింది. మనీలాండరింగ్ అంశం కావడంతో సీబీఐ ఛార్జిషీట్ ఆధారంగా ఈడీ విచారణ చేపట్టింది. క్రికెట్ అసోసియేషన్‌లోని కొందరు ఆఫీస్ బేరర్‌లతో పాటు ఇతరుల బ్యాంకు నిధులు మళ్లినట్లు ఈడీ గుర్తించింది.

## మంత్రి పదవికి సెంథిల్ బాలాజీ రాజీనామా



**చెన్నై :** మనీలాండరింగ్ కేసులో అరెస్టయి జైలులో ఉన్న తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీ మంగళవారం ఉదయం తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఈ విషయాన్ని డీఎంకే పార్టీ వర్గాలు ధృవీకరించాయి. మరో రెండు రోజుల్లో మద్రాస్ హైకోర్టులో బాలాజీ బెయిల్ పిటిషన్ విచారణకు రానున్న నేపథ్యంలో ఆయన తన మంత్రి పదవికి రాజీనామా చేయడం? చర్చనీయాంశమైంది. న్యాయపరమైన చిక్కుల వల్లే బాలాజీ తన మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చినట్లు తెలుస్తోంది. గత ఏడాది జూన్ 14న మనీలాండరింగ్ కేసులో బాలాజీని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)అరెస్టు చేసింది. గత అన్నాడీఎంకే ప్రభుత్వ హయాంలో బాలాజీపై చెన్నై క్రైమ్ బ్రాంచ్ పోలీసులు క్యాష్ ఫర్ జాబ్ స్కామ్ కేసు నమోదు చేశారు. ఈ కేసులో మనీలాండరింగ్ జరిగిందన్న ఆరోపణలపై ఈడీ బాలాజీని అరెస్టు చేసింది. అరెస్టయి జైలులో ఉన్నప్పటికీ బాలాజీని సీఎం స్టాలిన్ మంత్రివర్గంలోనే కొనసాగించారు. పోర్ట్‌ఫోలియో మాత్రం కేటాయిం?చలేదు. అయితే దీనిపై హైకోర్టు ఇటీవల అసంతృప్తి వ్యక్తం చేసింది.

## పాకిస్థాన్‌లో సంకీర్ణం.. ఆయనే ప్రధాని!



**ఇస్లామాబాద్ :** పాకిస్థాన్‌లో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటు ప్రయత్నాలు కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఏర్పాటుకు తమతో కలిసి వచ్చే పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ(పీపీపీ), ముత్తహిదా ఖ్వామీ మూమెంట్(ఎమ్‌క్యూఎమ్)పార్టీలకు అధ్యక్ష, నేషనల్ అసెంబ్లీ స్పీకర్ పదవులతో పాటు పలు మంత్రి పదవులిచ్చేందుకు నవాజ్ షరీఫ్ నేతృత్వంలోని పాకిస్థాన్ ముస్లిం లీగ్(పీఎంఎల్–ఎన్)అంగీకరించినట్లు తెలిసింది. ఈ మేరకు ఆదివారం పీపీపీ, ఎంక్యూఎం పార్టీ నేతలతో నవాజ్ షరీఫ్ జరిపిన చర్చలు విజయవంతమైనట్లు సమాచారం. ప్రధాని పదవిని మాత్రం పీఎంఎల్(ఎన్) తీసుకోనుంది. ఇమ్రాన్‌ఖాన్‌కు చెందిన పాకిస్థాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్(పీటీఐ)ను తప్ప మిగిలిన పార్టీలన్నింటినీ ప్రభుత్వ ఏర్పాటుకు నవాజ్‌షరీఫ్ ఆహ్వానించారు. ఈసారి మిలిటరీ కూడా నవాజ్ షరీఫ్‌కే మద్దతు పలుకుతోందని సమాచారం. ఇటీవలే జరిగిన ఎన్నికల్లో పీఎంఎల్ ఎన్‌కు 76 సీట్లు రాగా బిలావల్ బుట్టో నేతృత్వంలోని పీపీపీకి 54 సీట్లు, ఎంక్యూఎం పార్టీకి 17 సీట్లు వచ్చాయి. ఇక ఇమ్రాన్‌ఖాన్‌కు చెందిన పీటీఐ పార్టీకి అత్యధికంగా 97 సీట్లు రావడం గమనార్హం. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మెజారిటీ ఏ పార్టీకి రాకపోవడంతో సంకీర్ణం అనివార్యమైంది.

## వైజ్ఞానిక రంగంలో మహిళలకు సమ ప్రాధాన్యం.....




**ఐక్యరాజ్యసమితి :** విజ్ఞానశాస్త్రంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించి, ప్రోత్సహించాలని ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 11న 'సైన్స్‌లో బాలికలు, మహిళలు' అంతర్జాతీయ దినోత్సవ సందర్భంగా ఆయన ఒక సందేశమిస్తూ, శాస్త్ర, సాంకేతిక రంగాలలో మహిళలు, బాలికల కీలక పాత్ర పోషించాల్సిన ఆవశ్యకత గురించి గుటెరస్ నొక్కిచెప్పారు. అందరికీ మంచి భవిష్యత్తును నిర్మించేందుకు సైన్స్‌లో లింగ సమానత్వం అత్యంత ఆవశ్యకమన్నారు. శాస్త్రీయ సమాజంలో మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సవాళ్లను గుటెరస్ ప్రస్తావించారు. సైన్స్‌లో వత్తిని కొనసాగించకుండా నిరోధించే శారీరకపరమైన అడ్డంకులు, వివక్షను ఎదుర్కొంటూనే ఉన్నారని ఆయన చెప్పారు. మహిళలు అంతర్జాతీయ సైన్స్ సమాజంలో మూడింట ఒక వంతు మాత్రమే ఉన్నారని, వారు నిధులు, ప్రచురణ అవకాశాలు ఉన్నత స్థానాలను పొందడంలో అనేక అడ్డంకులను ఎదుర్కొంటున్నారని అన్నారు. "వాతావరణ మార్పుల నుండి కత్రిమ మేధస్సు వరకు అన్ని రంగాల్లోను సరికొత్త ఆవిష్కరణల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగేలా చూడాలని ఆయన కోరారు. అందరికీ విజ్ఞానం అందేలా చూసేందుకు ఇదే ఏకైక మార్గం" అని ఆయన ఉద్ఘాటించారు. సైన్స్‌లో లింగ అంతరాన్ని తగ్గించడానికి, గుటెర్రెస్ "లింగ మూస పద్ధతులను తొలగించడం మరియు సైన్స్‌ని ఎంచుకోవడానికి బాలికలను ప్రోత్సహించే రోల్ మోడల్‌లను ప్రోత్సహించడం, సైన్స్‌లో మహిళల అభివద్ధికి తోడ్పడే కార్యక్రమాలను చేపట్టడం వంటివి చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

## గాజాలో 67మంది పాలస్తీనియన్లు మృతి



గాజా : రఫా నగరంలో సోమవారం తెల్లవారుజామున ఇజ్రాయిల్ బలగాలు జరిపిన వైమానిక, సముద్ర దాడుల్లో 67మంది పాలస్తీనియన్లు మరణించారు. రాత్రి సమయంలో ఆకాశం నుండి యుద్ధ విమానాలు చేసిన దాడులతో శరణార్ధ శిబిరాల్లో బీభత్సం చోటు చేసుకుందని మీడియా పేర్కొంది. 20 నిముషాల పాటు ఈ పేలుళ్లు సాగాయి. గాయపడిన వారు, నిర్వాసితులు అందరూ షబౌరా ఏరియాలో తెరిచి వున్న ఒకే ఒక కువైటీ ఆస్పత్రికి మూకుమ్మడిగా పరుగులెత్తారని తెలిపింది. ఇజ్రాయిల్ సైన్యం దారుణాలతో ప్రజల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయని, ఒక రకమైన నిస్సహాయత నెలకొంటోందని ఒక విలేకరి వ్యాఖ్యానించారు. ఇదిలావుండగా, హమాస్‌పై పూర్తి విజయాన్ని సాధించేవరకు యుద్ధం కొనసాగుతూనే ఉంటుందని నెతన్యాహు స్పష్టం చేశారు. హమాస్ చెరలో వున్న బందీలను విడిపించడమే లక్ష్యమన్నారు. డచ్ ప్రధాని మార్క్ రూట్‌తో భేటీ సందర్భంగా నెతన్యాహు పై వ్యాఖ్యలు చేశారు. రఫా శివారు ప్రాంతమైన షబౌరాలో ఒక ఇంట్లో బందీలుగా వున్న ఇద్దరిని విడిపించినట్లు ఇజ్రాయిల్ ఆర్మీ తెలిపింది. మరోవైపు ఖాన్ యూనిస్ నగరంలోని నాజర్ ఆస్పత్రిలో ఏడుగురిని చంపేశారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

## 'ఏఐ వాయిస్ రోబోకాల్స్'పై అమెరికా నిషేధం



**వాషింగ్టన్ :** అగ్రరాజ్యం అమెరికాలో ఇటీవల 'డీప్‌ఫేక్' కలకలం సృష్టించింది. ఏకంగా అధ్యక్షుడు జో బైడెన్ వాయిస్‌ను అనుకరించేలా కొందరు మోసగాళ్లు ఏఐ–ఆధారిత ఫోన్‌కాల్స్‌ను సృష్టించి తప్పుడు ప్రచారానికి తెర తీశారు. దీంతో అప్రమత్తమైన అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. 'ఏఐ– ఆధారిత వాయిస్ రోబోకాల్స్'పై నిషేధం విధించింది. ఈమేరకు ఫెడరల్ కమ్యూనికేషన్ కమిషన్ ఓ ప్రకటనలో వెల్లడించింది. "కొంతమంది నేరగాళ్లు కృత్రిమమేధ సాంకేతికతను ఉపయోగించి నకిలీ వాయిస్ రోబోకాల్స్‌ను సృష్టిస్తున్నారు. వాటితో ప్రముఖుల కుటుంబాలను బెదిరించడం, సెలబ్రిటీలను ఇమిటేట్ చేసి తప్పుడు సమాచార వ్యాప్తికి పాల్పడుతున్నారు. గతంలోనూ ఇలాంటి ఆడియో, వీడియో కాల్స్‌ను సృష్టించినా.. ఇప్పుడు ఉన్న అధునాతన సాంకేతికతతో ఈ నకిలీలను గుర్తించడం కష్టంగా మారింది. ప్రస్తుత ఎన్నికల సీజన్‌లో ఇలాంటి ఫేక్ రోబోకాల్స్ కొత్త ముప్పును తెచ్చిపెడుతున్నాయి" అని ఎఫ్‌సీసీ కమిషనర్ జియోఫ్రే స్టార్క్స్ తెలిపారు.

## ధీరవనిత సరోజినీ నాయుడు

13 ఫిబ్రవరి 1879న హైదరాబాద్‌లోని బెంగాలీ బ్రాహ్మణ కుటుంబంలో డా: అఘోరనాథ్ చటోపాద్యాయ (నిజామ్ కాలేజ్ ప్రిన్సిపల్), బరదా సుందరీ దేవి పుణ్య దంపతులకు ప్రథమ సంతానంగా జన్మించిన సరోజినీ నాయుడు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, ఆంగ్ల రచయిత్రి, కవయిత్రి, నాయకురాలు, పౌరహక్కుల పరిరక్షకురాలు, మహిళాభ్యుదయ నేత, మేధావి, వక్త, సుస్వర గాయని, బాల మేధావి, పరిపాలనాదక్షురాలు, భారత జాతీయ కాంగ్రెస్ ముఖ్య నాయకురాలుగా మనందరికీ చిరపరిచితురాలే. తన గాత్రానికి ముగ్దుడైన మహాత్మాగాంధీ సరోజినీ నాయుడిని 'భారత కోకిల (నైటింగేల్ ఆఫ్ ఇండియా)' అని నామకరణం చేశారు. మెట్రిక్యులేషన్‌ను యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్, కింగ్స్ కాలేజ్ లండన్, గిర్టన్ కాలేజ్ కేంబ్రిడ్జిల్లో నిజామ్ స్కాలర్‌షిప్‌తో ఉన్నత విద్యను అభ్యసించింది మన సరోజినీ నాయుడు. 1905లో వలసపాలనకు వ్యతిరేకంగా గళమెత్తి, 'స్వరాజ్య' పిలుపుకు ఆకర్షితురాలై గాంధీ అనుచరురాలిగా భారత జాతీయ కాంగ్రెస్ ఉద్యమంలో పాల్గొన్నారు. 1925లో భారత జాతీయ కాంగ్రెస్ ప్రథమ మహిళా అధ్యక్షురాలిగా, 1947లో యునైటెడ్ ప్రొవిన్స్ (ప్రస్తుత యూపీ) గవర్నర్‌గా సేవలు అందించారు. బాలలు, దేశభక్తి, ప్రేమరసం, విషాద గీతాల రచయితగా కీర్తిని గడించిన "నైటింగేల్ ఆఫ్ ఇండియా" వైద్యులు డా: పైడిపాటి గోవిందరాజులు నాయుడిని కందుకూరి వీరేశలింగం పంతులు సమక్షంలో 19వ ఏట కులాంతర, ప్రాంతాంతర వివాహమాడి ఆదర్శంగా నిలిచారు. 1915 – 1918 మధ్య మాతృ దేశాన్ని పర్యటించి జాతీయతాభావం, మహిళా వికాసం, సామాజిక అభ్యున్నతి అంశాలలో ప్రసంగించి ప్రజలను చైతన్య పరిచారు. నెహ్రూ, మదన్ మోహన్ మాలవీయ, గోపాలకృష్ణ గోకలే, రబింద్రనాథ్ టాగూర్, అన్నీ బిసెంట్ లాంటి ప్రముఖుల మార్గదర్శకత్వంలో పని చేశారు. 'ఉప్పు సత్యాగ్రహం', 'సహాయ నిరాకరణ', 'క్విట్ ఇండియా' లాంటి ఉద్యమాల్లో ముందు నడిచి 21 నెలలు జైలు పాలైనారు. సరోజినీ నాయుడు తన 12వ ఏటనే రచనలు ప్రారంభించి మెహర్ మున్నీర్, ది గోల్డన్ త్రిషోల్డ్, ఇన్ ది బజార్స్ ఆఫ్ హైదరాబాద్?, ది ఫాదర్ ఆఫ్ ది డాన్, ది బర్డ్ ఆఫ్ టైమ్, ది బ్రోకెన్ వింగ్స్, ది ఫెదర్ ఆఫ్ ది డాన్, దిస్పెట్రెడ్ ఫ్లూట్ లాంటి పలు కవితా సంకలనాలు రచించి, చక్కటి స్వరంతో గానం చేశారు. పిల్లల అనాథ(శ్రమాలు, బాలికల విద్యకు పరితపించి, మహిళోద్ధరణకు కంకనబద్ధులై 1917లో భారత మహిళా సంఘం ఏర్పాటు చేశారు. యునివర్సిటీ ఆఫ్ లండన్ రూపొందించిన 150 మంది ప్రపంచ ధీరవనితల జాబితాలో చోటు దక్కించుకున్నారు. కైసర్–ఇ–హింద్? బంగారు పతకం, గూగుల్ డూగుల్, భారత కోకిల లాంటి పురస్కారాలను పొందిన సరోజినీ నాయుడు పేరును 5647 ఉల్క లేదా నక్షత్ర శకలానికి పెట్టడం జరిగింది. ఉర్దూ, తెలుగు, ఆంగ్లం, బెంగాలీ, పార్సీ భాషలు మాట్లాడే సరోజినీ నాయుడు ఆధునిక భారత రూపకర్తల్లో ఒకరుగా సుస్థిర స్థానం దక్కించుకున్నారు. ఐదుగురు పిల్లలకు తల్లి అయిన సరోజినీ నాయుడును మహాత్మా గాంధీ 'చాకోలేట్ వర్ణపు మిక్కీ మౌస్', 'డియర్ బుల్‌బుల్' అనే ముద్దు పేర్లతో పిలిచే వారు. తన 70వ ఏట అనారోగ్యంతో లక్నోలో 02 మార్చి 1949న తుది శ్వాస విడిచారు. 13 ఫిబ్రవరి సరోజినీనాయుడు జన్మదినం సందర్భంగా భారత ప్రభుత్వం 'జాతీయ మహిళా దినం'గా పాటిస్తున్నది. సృష్టిలో సగభాగమైన మహిళా సమాజం పట్ల చిన్న చూపు, లింగ అసమానతల అగాధాలు, మహిళా హక్కుల హననాలు, భ్రూణహత్యలు, గృహ హింసలు, బాల్యవివాహాలు, బాల కార్మికులు, లైంగిక వేధింపులు, మహిళా స్వేచ్ఛ, ఆసిడ్ దాడులు, వరకట్న వేధింపులు, బాలిక అక్రమ రవాణ, మహిళల అవిద్య, అత్యాచార హత్యలు, ఆర్థిక స్వావలంభన లేకపోవడం లాంటి పలు గంభీర సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన కలిగించడానికి 13 ఫిబ్రవరి వేదికలను వినియోగిస్తారు. ప్రపంచంలోని 160 దేశాల లింగ అసమానతల సూచికలో భారత్ స్థానం 127 ఉండడం భారతీయ మహిళల దుస్థితికి అద్దం పడుతున్నది. దేశంలో సెకండరీ విద్య పూర్తి చేసిన పురుషులు 63.5 శాతం ఉండగా, మహిళల్లో 39 శాతం మాత్రమే ఉన్నారు. శ్రామిక లోకంలో పురుషులు 78.8 శాతం ఉండగా, మహిళల్లో 27.2 శాతం కనిపిస్తున్నది. నాగరిక సమాజంలో పిల్లల పెంపకంలో బాలికల పట్ల వివక్ష అధికంగా ఉండడం విచారకరం. పార్లమెంట్‌లో మహిళా ప్రాధాన్యత 14.5 శాతం మాత్రమే ఉండడం గమనార్హం. ఆధునిక యుగంలో మహిళలు పురుషులతో సమానంగా అంతరిక్షంలో విహరించడం, యుద్ధక్షేత్రాల్లో ధీరవనితలుగా రుజువు చేసుకోవడం, హెలికాప్టర్/విమాన పైలెట్లు లాంటి అన్ని వర్గాల్లో ముందుండి తమ ప్రతిభను ప్రదర్శించడం హర్షదాయకం. నేటి యువతకు, ముఖ్యంగా మహిళలకు ప్రేరణగా నిలుస్తున్న ధీర వనిత సరోజినీ నాయుడు జీవితం మన మహిళామణులకు ప్రేరణ కావాలని, సన్మార్గాన్ని చూపాలని కోరుకుందాం. తన గాత్రానికి ముగ్దుడైన మహాత్మాగాంధీ సరోజినీ నాయుడిని 'భారత కోకిల (నైటింగేల్ ఆఫ్ ఇండియా)' అని నామకరణం చేశారు. మెట్రిక్యులేషన్‌ను యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్, కింగ్స్ కాలేజ్ లండన్, గిర్టన్ కాలేజ్ కేంబ్రిడ్జిల్లో నిజామ్ స్కాలర్‌షిప్‌తో ఉన్నత విద్యను అభ్యసించింది మన సరోజినీ నాయుడు.

# ఆకులతో కొలెస్ట్రాల్ తగ్గించేయువచ్చు......





కొలెస్ట్రాల్ చాలా వ్యాధులకు మూల కారణం. శరీరంలో కొలెస్ట్రాల్ లెవెల్స్ పెరడం వల్ల రక్తపోటు, గుండె వ్యాధులు, కిడ్నీ వ్యాధులు, మధుమేహం ఇలా అన్నీ ఒకదాని వెంట మరొకటిగా వెంటాడవచ్చు.అందుకే కొలెస్ట్రాల్ నియంత్రణ అనేది చాలా అవసరం. మరి కొలెస్ట్రాల్ నియంత్రణ ఎలా అనేది ఇప్పుడు తెలుసుకుందాం. శరీరంలో కొలెస్ట్రాల్ పెరిగితే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కొన్ని చిట్కాలతో సులభంగా తగ్గించవచ్చు. ముఖ్యంగా ఆకుపచ్చని ఆకుల్లో ఉండే అద్భుతమైన ఔషధాలు కొలెస్ట్రాల్ లెవెల్స్‌ను చాలా సులభంగా తగ్గిస్తాయి. వాస్తవానికి కొలెస్ట్రాల్ అనేది మాంసకృతులు, హార్మోన్స్ తయారీలో ఉపయోగపడతాయి. అయితే ఇది పరిమితంగా ఉండాలి. మోతాదు మించితే వివిధ రకాల సమస్యలకు కారణమౌతుంది. శరీరంలో కొలెస్ట్రాల్ లెవెల్ వయస్సును బట్టి మారుతుంటుంద. కొలెస్ట్రాల్ అనేది సాధారంగా జీవనశైలి సరిగ్గా లేకపోవడం వల్ల వస్తుంది. చాలామంది మెడిసిన్ తీసుకోవడం ద్వారా కొలెస్ట్రాల్ నియంత్రిస్తుంటారు. కానీ ప్రకృతి సహాయంతో సహజసిద్ధంగా తగ్గించుకుంటే మంచిది.కరివేపాకు గురించి అందరికీ తెలిసిందే. ప్రకృతిలో విరివిగా లభించే కరివేపాకు కొలెస్ట్రాల్ తగ్గించడంలో చాలా అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్ లెవెల్స్‌ను తగ్గిస్తాయి. గుడ్ కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీనికోసం రోజూ 8-10 కరివేపాకుల్ని వంటల్లో ఉపయోగించవచ్చు లేదా జ్యూస్ చేసుకుని తాగవచ్చు. కొలెస్ట్రాల్ తగ్గించే మరో అద్భుతమైన ఔషదం కొత్తిమీర. ప్రతి వంటింట్లో తప్పకుండా లభిస్తుంది. కేవలం వంటల్లోనే ఉపయోగిస్తుంటారు. కానీ ఆరోగ్య పరిరక్షణలో కొత్తిమీర అద్భుతంగా ఉపయోగపడుతుంది. కొత్తిమీరను సలాడ్ రూపంలో లేదా చట్నీ చేసి తినవచ్చు.నేరేడు ఆకులు కూడా కొలెస్ట్రాల్ తగ్గించడంలో చాలా బాగా దోహదపడతాయి. నేరేడు ఆకులు మంచి ప్రత్యామ్నాయం.

# పాలతో లెక్కలేనన్ని ప్రయోజనాలు...?



పాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. అందుకే ప్రతిరోజు తప్పకుండా పాలను తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి కూడా ఎన్నో రకాల ప్రయోజనాలు చేకూరతాయి.అంతేకాకుండా ఎన్నో రకాల అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ముఖ్యంగా పాలు తరచూ తీసుకోవడం వల్ల శరీరంలో ఎన్నో రకాల మార్పులు జరుగుతాయట. అవేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం. పాలలోని ఎన్నో మంచి గుణాలు శరీరానికి కావాల్సిన విటిమన్లను, పోషకాలను అందిస్తుంది. కాల్షియంకు పెట్టింది పేరైన పాల వల్ల శరీరంలో కాల్షియం లోపాన్ని జయించవచ్చు. దీంతో ఎముకలు, దంతాలు బలంగా మారుతాయి. టీ కంటే పాలను తీసుకోవాలని సూచిస్తుంటారు. అయితే పగలు పాలు తాగితే ఎన్ని లాభాలు ఉంటాయో,అంతకంటే ఎక్కువ లాభాలు రాత్రి పూట తీసుకోవడం వల్ల ఉంటాయట. ఆ ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. రాత్రి పడుకునే ముందు ఒక గ్లాసు గోరు వెచ్చిన పాలు తాగితే గాఢమైన నిద్రను సొంతం చేసుకోవచ్చు. నిద్రలేమి సమస్యతో బాధపడే వారికి పాలు బెస్ట్ ఆప్షన్.ఇక పాలలో ఒక చెంచా పసుపు కలుపుకొని తాగడం వల్ల మరిన్ని లాభాలు ఉంటాయి. అలాగే రాత్రి ఒక గ్లాసు పాలలో చెంపా పసుపు వేసుకొని తాగితే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఇక దంతాలు, ఎముకలు బలహీనంగా ఉన్న వారు పాలను తీసుకోవడం వల్ల సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ప్రతీ రోజూ రాత్రి పాలు తాగితే కండరాలు సైతం బలంగా మారుతాయి. మల బద్ధకం సమస్యతో బాధపడే వారికి కూడా పాలు బెస్ట్ ఆప్షన్‌గా చెబుతున్నారు. రాత్రి పడుకునే ముందు ఒక అరటి పండుతోపాటు పాలు తీసుకోవడం వల్ల బలబద్ధకం సమస్య దరిచేరదు. రాత్రి పడుకునే ముందు పాలలో చిటికెడు ఎండు మిర్చి కలుపుకొని తాగడం వల్ల మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. పడుకునే ముందు పాలు తాగితే ఉదయం లేవగానే శరీరం ఎంతో యాక్టివ్ గా ఫ్రెష్ గా ఉంటుంది.

# ఈ చిట్కాలు పాటిస్తే.. నెలకు 5 కేజీలు తగ్గుతారు...

చురుగ్గా పనిచేయాలన్నా, నడిచేటపుడు ఆయాసం రాకుండా ఉండాలన్నా, ఏ పనైనా తేలికగా చేయగలగాలన్నా.. మన శరీరం సహకరించాలి.

అలా సహకరించాలంటే.. మన శరీరం మన ఆధీనంలో ఉండాలి. అధికబరువు అనేక అనర్థాలకు దారితీస్తుంది. సరైన ఆహార విధానం, జీవనశైలి పాటిస్తే.. ఈజీగా తగ్గొచ్చు. జంక్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్ వంటి వాటికి దూరంగా ఉంటూ.. క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ.. హెల్దీ ఆహారం తినడం అవసరం. బరువు తగ్గాలన్న లక్ష్యాన్ని స్థిరంగా ఉంచుకోవాలి. మనం ఉండే తీరు కూడా.. బరువును తగ్గించే ప్రణాళికలకు తోడు మనం ఉండే తీరు కూడా ముఖ్యం. ఒక వ్యక్తికి ఎలాంటి శిక్షణ పనిచేస్తుందో.. మరో వ్యక్తికీ అలాంటిదే పనిచేస్తుందని గ్యారెంటీ లేదు. మీ శరీరంపై మీరు శ్రద్ధ వహించడం చాలా అవసరం. కొన్ని చిట్కాలు బరువు తగ్గించడంలో చాలా ఉపయోగపడుతాయి. అవేంటో చూద్దాం.పోషకాహారం మీ డైట్ లో భాగమవ్వాలి. కేలరీలను తగ్గించేందుకు.. పండ్లు, కూరగాయులు, లీన్ ప్రొటీన్లు, తృణధాన్యాల పరిమాణాన్ని పెంచుకోవాల.




# వాటర్ యాపిల్స్ బెనిఫిట్స్ వేరు.....!




మనం మార్కెట్లో రకరకాల పండ్లను చూస్తూ ఉంటాం. సీజన్ ని బట్టి కూడా పండ్లు మారుతూ ఉంటాయి. అయితే ప్రస్తుతం సూపర్ మార్కెట్లలో మార్కెట్లలో కొత్త కొత్త పండ్లు వస్తున్నాయి.అందులో భాగంగానే వాటర్ యాపిల్ ఒకటి. ఇది చూడడానికి గులాబీ రంగు లో ఉంటుంది. కానీ దీనిని తినడం వల్ల శరీరానికి బోలెడు లాభాలు కలుగుతాయి. ప్రస్తుతం ఈ పండ్లు సూపర్ మార్కెట్లతో పాటు రోడ్లపై కూడా సూపర్ మార్కెట్లతో పాటు రోడ్లపై కూడా విపరీతంగా లభిస్తున్నాయి. అలాగే కొన్నిచోట్ల ఈ పండ్లకు సంబంధించిన చెట్లను కూడా విపరీతంగా అమ్ముతున్నారు. ఇవి చెట్లకు గుత్తులు గుత్తులుగా కాస్తాయి. అయితే ఈ పండు తినడానికి ఎంతో రుచిగా ఉంటుంది. కాబట్టి చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు అందరూ ఇష్టపడి తింటూ ఉంటారు.. ముఖ్యంగా డయాబెటిస్తో బాధపడుతున్న వారు ఈ పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల బోలెడు లాభాలు కలుగుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఈ పండ్లలో ఉండే గుణాలు ఇతర దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం కలిగించేందుకు కూడా ఎంతగానో సహాయపడతాయి.

# వాల్‌నట్స్ తింటే ఈ వ్యాధులు దరిచేరవు



వాస్తవానికి శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే దాదాపు అన్ని రకాల పోషక పదార్థాలు పుష్కలంగా ఉండాలి. ముఖ్యంగా విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు అవసరం ఎంతైనా ఉంటుంది.ఇవి కావాలంటే డ్రై ఫ్రూట్స్ తప్పకుండా తీసుకోవాలి. ఇందులో ముఖ్యమైంది వాల్‌నట్స్. డ్రై ఫ్రూట్స్‌లో అత్యంత శక్తివంతమైనవి వాల్‌నట్స్. ఇందులో ఉండే పోషక విలువల కారణంగా ఆరోగ్యానికి చాలా ప్రయోజనం కలుగుతుంది. వాల్‌నట్స్‌లో ఉండే పోషకాల కారణంగా అద్భుత ప్రయోజనాలు చేకూరుతాయి. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చాలా రకాల అనారోగ్య సమస్యల్నించి రక్షించుకోవచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా గుండె ఆరోగ్యానికి చాలా చాలా మంచిది. వాల్‌నట్స్‌లో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, ప్లాంట్ స్టేరోల్, ఎల్ ఆజినిన్ వంటి పోషకాలు గుండె ఆరోగ్యానికి చాలా లాభదాయకం. వాల్‌నట్స్ వల్ల కొలెస్ట్రాల్ నియంత్రించేందుకు, రక్తపోటు తగ్గించేందుకు, రక్త నాళికల్ని ఆరోగ్యంగా ఉంచేందుకు దోహదం చేస్తాయి. గుండె వ్యాధుల ముప్పు తగ్గుతుంది.వాల్‌నట్స్‌లో ఉండే ఫైబర్, హెల్తీ ఫ్యాట్ శరీరంలో బ్లడ్ షుగర్ లెవెల్స్ నియంత్రణలో అద్భుతంగా ఉపయోగపడతాయి. మధుమేహం వ్యాధిగ్రస్థులకు అద్భుతంగా పనిచేస్తుంది. వాల్‌నట్స్‌లో ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది. అంటే ఇన్సులిన్ వినియోగం సరిగ్గా ఉండేట్టు చేస్తుంది.

# కివీ పండ్ల అద్భుతమైన ప్రయోజనాలు...



కివీ పండ్ల వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తరచుగా తీసుకోవడం వల్ల ఎన్నో రకాల అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ముఖ్యంగా కివీ పండును తీసుకోవడం వల్ల ఎనిమిది రకాల అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయి. మరి ఆ ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. విటమిన్ సి, విటమిన్ కె, విటమిన్ ఇ, పొటాషియం, ఫోలేట్ అధిక మొత్తంలో ఉంటాయి. కివీస్ డైటరీ ఫైబర్‌ను కూడా అందిస్తుంది. జీర్ణక్రియకు ప్రయోజనకరంగా ఉంటుంది. కివీస్ విటమిన్ సి కలిగి ఉంటుంది.రోగనిరోధక శక్తిని పెంచడంలో సాయపడుతుంది. ఆరోగ్యకరమైన చర్మం, బలమైన కణజాలాలకు కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. కివీ లో విటమిన్ సి, విటమిన్ ఇ, ఫ్లేవనాయిడ్స్ వంటి వివిధ యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఫ్రీ రాడికల్స్, ఆక్సీకరణ ఒత్తిడి నుంచి శరీరాన్ని రక్షించడంలో సాయపడతాయి. దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. అలాగే కివీ లో డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగు క్రమబద్ధతకు సపోర్టు ఇస్తుంది. కివీ లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. రక్తపోటు స్థాయిలను నియంత్రించడంలో సాయపడుతుంది. అదనంగా, అధిక స్థాయి డైటరీ ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఆరోగ్యకరమైన హృదయనాళ వ్యవస్థకు దోహదం చేస్తాయి. కివీ లో కెరోటినాయిడ్లు, విటమిన్ ఎ, ఇ వంటి విటమిన్లు ఉంటాయి. కంటి చూపును మెరుగుపర్చడంలో వయస్సు,సంబంధిత మచ్చల క్షీణతను నివారించడానికి ప్రయోజనకరంగా ఉంటాయి. కివీ లో విటమిన్ కె, కాల్షియం, ఫాస్పరస్ వంటి ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, బోలు ఎముకల వ్యాధిని నివారించడానికి సరైన ఎముక సాంద్రతను పెంచడంలో సాయపడుతుంది. కివీ యాంటీ ఆక్సిడెంట్లు, అవసరమైన పోషకాలను అందిస్తుంది. మెదుడు పనితీరును, జ్ఞాపకశక్తిని మెరుగు పరుస్తుంది. న్యూరోడెజెనరేటివ్ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అదేవిధంగా కివీ లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఉబ్బసం కలిగిన శ్వాసకోశ లక్షణాలు, తీవ్రతను తగ్గించడంలో సాయపడవచ్చుట.

# శీతాకాలంలో నల్లద్రాక్ష తింటే...?



మామూలుగా పండ్లలో ఎక్కువ శాతం మంది ఇష్టపడే వాటిలో ద్రాక్ష కూడా ఒకటి. ద్రాక్షలో మనకు నల్ల ద్రాక్ష, తెల్ల ద్రాక్ష అని రెండు రకాల ద్రాక్ష లభిస్తూ ఉంటుంది..ఇందులో నల్లద్రాక్షనే ఎక్కువగా ఇష్టపడుతూ ఉంటారు. నల్ల ద్రాక్ష వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం తెలిసిందే. ముఖ్యంగా నల్ల ద్రాక్ష చలికాలంలో చేసే మేలు అంతా ఇంతా కాదు. చలికాలంలో శ్వాసకోశ సమస్యలు అధికంగా వస్తుంటాయి. ఈ సమస్యలు రాకుండా ఉండేందుకు నల్ల ద్రాక్ష తీసుకోవడం మంచిది. నల్ల ద్రాక్ష తీసుకోవడం వల్ల శరీరానికి మేలు కలుగుతుంది. నల్ల ద్రాక్షాలు చలికాలంలో తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ రక్తపోటు స్థాయిలో నియంత్రణ ఉంటుంది. రాత్రిపూట ఎండు ద్రాక్షలను నీటిలో నానబెట్టి ఆ నీటిని ద్రాక్షలను తీసుకోవడం ద్వారా కాలేయం శుభ్రపడుతుంది. వీటిని రాత్రి మొత్తం నీటిలో నానబెట్టడం ద్వారా వాటి ఆరోగ్య ప్రయోజనాలు అనేక రెట్లు పెరుగుతాయి. ఎందుకంటే ఇందులో యాంటీ ఆక్సిడెంట్ లో పరిమాణం అధికంగా ఉంటుంది.

# భారతీయ వైభవానికి తార్కాణం

అది భారత దేశపు రాజధాని. వివిధ పాలకుల ఎలుబడులలో మహెూన్నత వైభవానికి ఉత్తుంగ శిఖరంలా నిలిచిన ఢిల్లీ నగరమది. భారతీయ ప్రాచీన సభ్యతా సంస్కృతులకు, సాంప్రదాయాలకు, వారసత్వాలకు, ఆచార వ్యవహారాలకు విభిన్న జాతులకు, మతాలకు, కులాలకు వేలాది సంవత్సరాల సాక్షీభూతంగా నిలిచి ఉంది. సహస్రాబ్దుల కాలగమనంలో ఎన్నో ఉత్థాన పతనాలను అనుభవించింది. 42.7 చదరపు కి.మీ. విస్తీర్ణం కలిగిన ప్రస్తుత క్రొత్త ఢిల్లీ, మెట్రోపాలిత ప్రాంతంలో, భారత ప్రభుత్వ కేంద్రపాలిత ప్రాంత పరిధిలో ఉంది. యునైటెడ్ కింగ్ డంకు చెందిన వాస్తు నిపుణులు తయారు చేసిన నిర్మాణ నమూనా అధారంగా రూపొందించిన కొత్త ఢిల్లీ 1931 ఫిబ్రవరి 13న దేశ రాజధానిగా ప్రారంభించ బడింది. కొత్త ఢిల్లీ పూర్వాపరాలు ఒక్కసారి మననం చేసుకుంటే... ఢిల్లీ కేంద్రంగా ఎన్నో వేల సంవత్సరాల చరిత్రలో ఎన్నో సామ్రాజ్యాలు వెలిశాయి, పతన మైనాయి. మహా భారతంలో పాండవుల రాజధాని ఇంద్రప్రస్థం అని ఈ నగరాన్ని ప్రస్తావించారు. 19వ శతాబ్దారంభం వరకు "ఇందర్‌పాత్" అనే గ్రామం ఇక్కడ ఉండేది. బ్రిటిష్‌వారి క్రొత్త రాజధాని నిర్మాణంలో ఆ గ్రామం కనుమరుగు అయింది. క్రీ.పూ. 1000 సంవత్సరాల నాటి రంగువేసిన కూజాలు త్రవ్వకాలలో వెలుగు చూశాయి. పురావస్తు పరిశోధనా సంస్థ (ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా) వారి అంచనాల ప్రకారం వేల సంవత్సరాలలో నిర్మించిన చారిత్రిక కట్టడాలు 60,000 పైగా ఢిల్లీలో ఉన్నాయి. ఇటీవలి చరిత్ర లోనే "ఏడు సామ్రాజ్యాల రాజధాని"గా ఢిల్లీని వర్ణిస్తారు. గంగా - యమునా మైదానానికి... ఆరావళీ - వింధ్య పర్వత శ్రేణులకు మధ్య ప్రాంతంలో క్రొత్త ఢిల్లీ, యమునా నదికి పశ్చిమ భాగాన ఉన్నందున పురాతన కాలం నుండి ఢిల్లీ ప్రధాన వర్తక మార్గాలకు కూడలిగా ఉంది. ఆ సౌకర్యాల కారణంగానే అక్కడ విద్య, సంస్కృతి, రాజ్యాధికారాలు, వర్ధిల్లాయి. మౌర్యసామ్రాజ్యం కాలం నాటి (క్రీ.పూ. 300) ఆధారాలు స్పష్టంగా తెలుస్తున్నాయి. అప్పటి నుండి ఢిల్లీ అవిచ్ఛిన్నంగా జనావాసంగా వర్ధిల్లింది. శ్రీనివాసపురి ప్రాంతంలో అశోకుని కాలంనాటి శాసనం 1966లో కనుగొన్నారు. ఫిరోజ్‌షా తుగ్లక్ రెండు అశోకుని కాలం నాటి శాసన స్తంభాలను ఢిల్లీకి తెచ్చాడు. కుతుబ్ మినార్ వద్ద ప్రసిద్ధి చెందిన ఉక్కు స్తంభం గుప్త వంశజుడు కుమార గుప్తుడు క్రీ.శ. 320-540 మధ్యకాలంలో తయారు చేయించ బడింది. దానిని 10వ శతాబ్దంలో ఢిల్లీకి తెచ్చారు. 1857 నుండి, ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం తరువాత, ఢిల్లీ బ్రిటిష్‌వారి అధీనంలోకి వచ్చింది. అప్పుడు బ్రిటిషు వారు కలకత్తా నుండి రాజ్యం చేస్తున్నందు వలన ఢిల్లీ రాజధాని నగరం హెూదాను కోల్పోయింది. మళ్ళీ 1911 లో కలకత్తా నుండి రాజధాని ఢిల్లీకి మార్చారు. ఎడ్విన్ లుట్యెన్స్ అనే భవన నిర్మాణ శిల్పి పాత నగరంలో కొంత భాగాన్ని పూర్తిగా కూలద్రోయించి క్రొత్త ఢిల్లీలోని ప్రభుత్వ భవనాల నిర్మాణాన్ని చేయించాడు. ఆంగ్లేయుల పాలనా కాలమందు డిసెంబరు 1911



వరకూ భారత రాజధాని కలకత్తా నగరం వుండేది. ఆ తరువాత రాజధాని ఢిల్లీకి మార్చ బడింది. కానీ ప్రాచీన కాలం నుండి ఢిల్లీ రాజకీయ కేంద్రముగా వుంటూ వస్తున్నది. ప్రత్యేకంగా మొఘల్ సామ్రాజ్య కాలం నుండి ముఖ్యంగా 1799 నుండి 1849 వరకూ ఢిల్లీ కేంద్రంగా వుంటూ వచ్చింది. 1900 ప్రారంభంలో బ్రిటిష్ పరిపాలనా కాలంలో భారత రాజధానిని, కలకత్తా నుండి ఢిల్లీకి మార్చాలనే ప్రతిపాదన వచ్చింది. కలకత్తా భారత్ కు ఈశాన్య దిశలోనూ, భారత్‌కు చెందిన అనేక ప్రాంతాలకు చాలా దూరంగా వుండేది. ఈ కారణాన బ్రిటిష్ రాజ్ పరిపాలనా సౌలభ్యం కొరకు రాజధానిని ఢిల్లీకి మార్చడమే ఉత్తమమని భావించింది. చక్రవర్తి 5వ జార్జి, భారత రాజధాని, కలకత్తా నుండి ఢిల్లీకి మార్చాలని ప్రకటించాడు. షాజహాన్ చే నిర్మింపబడిన పాత ఢిల్లీకి దక్షిణాన క్రొత్త ఢిల్లీ ఉంది. క్రొత్త ఢిల్లీ ఏడు ప్రాచీన నగరాల ప్రాంతంలో ఉంది. ఈ ప్రాంతంలోనే "యంత్ర మందిరం" లేదా జంతర్ మంతర్, లోధీ గార్డెన్స్ మొదలగునవి ఉన్నాయి. కొత్త ఢిల్లీని బ్రిటిష్ వాస్తు శిల్పులు సర్ ఎడ్విన్ లుటియెన్స్, సర్ హెర్బర్ట్ బేకర్ రూపొందించారు. కొత్త రాజధానిని 10 ఫిబ్రవరి 1931 న వైస్రాయ్ మరియు భారత గవర్నర్ జనరల్ లార్డ్ ఇర్విన్ ప్రారంభించారు. కలకత్తా (ఇప్పుడు కోల్‌కతా) బ్రిటిష్ రాజ్ కాలంలో, డిసెంబర్ 1911 వరకు భారత దేశానికి రాజధానిగా ఉంది. పంతొమ్మిదవ శతాబ్దం చివరి నుండి కలకత్తా జాతీయవాద ఉద్యమాలకు కేంద్రంగా మారింది. ఇది బ్రిటిష్ ఇండియా వైస్రాయ్ లార్డ్ కర్జన్ చేత బెంగాల్ విభజనకు దారి తీసింది. ఇది కలకత్తాలో బ్రిటిష్ అధికారుల రాజకీయ హత్యలతో సహా భారీ రాజకీయ, మత పరమైన తిరుగు బాటును సృష్టించింది. ప్రజలలో వలస రాజ్యాల వ్యతిరేక భావాలు బ్రిటీష్ వస్తువులను పూర్తిగా బహిష్కరించ డానికి దారి తీశాయి. పరిస్థితులను గమనించి, వెంటనే రాజధానిని న్యూ ఢిల్లీకి మార్చింది. డిసెంబర్ 12, 1911 న, అప్పటి భారత చక్రవర్తి జార్జ్ %ు%, అయన భార్య క్వీన్ మేరీతో కలిసి బ్రిటిష్ రాజ్ రాజధాని కలకత్తా నుండి ఢిల్లీకి మార్చాలని ప్రకటించారు. ఢిల్లీ కొత్త నగరాన్ని నిర్మించడానికి భూమిని, భూసేకరణ చట్టం 1894 కింద స్వాధీనం చేసుకున్నారు. 1912 లో మొదటిసారి ఢిల్లీ సందర్శించిన బ్రిటిష్ వాస్తు శిల్పులు ఎడ్విన్ లుటియెన్స్, హెర్బర్ట్ బేకర్ ప్రణాళిక సిద్ధం చేశారు. కాంట్రాక్టు శోభా సింగ్‌కు ఇవ్వబడింది. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత ప్రారంభమై...1931లో నగర నిర్మాణం పూర్తయిన తర్వాత 1931లో ఫిబ్రవరి 13న, లార్డ్ ఇర్విన్‌చే న్యూ ఢిల్లీ రాజధానిగా ప్రారంభించ బడింది. భారత స్వాతంత్ర్యం తరువాత, 1947 లో, కొద్దిపాటి స్వయం ప్రతిపత్తి నిచ్చి, భారత ప్రభుత్వంచే నియమించ బడ్డ ప్రధాన కమీషనర్ కు పరిపాలనాధికారాలు ఇవ్వ బడ్డాయి. 1956 లో ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటింప బడినది. అలాగే ప్రధాన కమీషనర్ స్థానే లెఫ్టినెంట్ గవర్నర్ ను నియమించారు. భారత రాజ్యాంగ (69వ సవరణ - 1991) ప్రకారం, పూర్వపు జాతీయ రాజధాని ప్రాంతాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా మార్చారు. ద్వంద ప్రభుత్వ ( డయార్కీ) వ్యవస్థను పరిచయం చేశారు. ఈ వ్యవస్థలో ఎన్నికైన ప్రభుత్వానికి విశాలాధికారాలు ఇవ్వబడ్డాయి. లా-,-ఆర్డర్ అధికారాలు మాత్రం కేంద్ర ప్రభుత్వ చేతులలో వుంటాయి.

# దక్షిణాదిపై ఆర్థిక వివక్ష?



దక్షిణ రాష్ట్రాల నిధులు, ఉత్తర రాష్ట్రాల నిధులనే అంశాన్ని పురస్కరించుకొని దేశంలో వున్నట్లుండి ఒక ముఖ్యమైన చర్చ మొదలైంది. దక్షిణాది అభివృద్ధి, సంపదలు, పన్నుల వసూళ్ళు ఉత్తరాది కన్నా ఎక్కువ కాగా, వాటిని వెనుకబడిన ఉత్తరాది రాష్ట్రాలకు మళ్ళిస్తున్నారని, కేంద్ర నిధుల కేటాయింపులో దక్షిణాది పట్ల వివక్ష చూపుతున్నారనేది ఈ చర్చలోని ప్రధానాంశం. నిజానికి ఈ ఫిర్యాదు కొంత కాలం నుంచి వున్నా, దీనిని అజెండా చేసుకొంటూ కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, కేరళ ముఖ్యమంత్రి విజయన్ స్వయంగా ఢిల్లీలో గత కొద్ది రోజుల క్రితం నిరసన కార్యక్రమాలు నిర్వహించడం, తమిళనాడు ప్రభుత్వం అదే విషయమై గొంతెత్తడం, ఆప్ ప్రభుత్వం సంఘీభావం తెలపడం దీన్నంతటినీ ప్రధాని మోడీ పార్లమెంటులో విమర్శించడంతో ఈ అంశానికి సరికొత్త ప్రాధాన్యం ఏర్పడింది. తాము అధికారంలో వున్నప్పుడు బిఆర్ఎస్ ఈ వివక్షను పదే పదే ఎత్తి చూపుతుండటం తెలిసిందే. ఉత్తరాది కన్నా దక్షిణ రాష్ట్రాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాయన్నది స్వయంగా కేంద్ర సంస్థలతో పాటు అనేక స్వతంత్ర అధ్యయనాలు ఎప్పటి నుంచో చెప్తున్న విషయం. ఈ స్థితికి కారణాలు ఉత్తర రాష్ట్రాల కన్నా దక్షిణ రాష్ట్రాల పాలన సమర్థవంతంగా సాగడం. శాంతి భద్రతలు మెరుగుగా వుండి అభివృద్ధికి సానుకూల వాతావరణం ఏర్పడటం. సామాజిక సంక్షేమ రంగంలో ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు. మంచి అభివృద్ధి మూలంగా ఆర్థిక రంగం స్థిరంగా వుండి పన్నుల వసూళ్ళు గణనీయంగా పెరుగుతుండటం. విద్య, వైద్య పురోగమనాలు, మౌలిక సదుపాయాల విస్తరణలు. ప్రజల చైతన్యం మూలంగా జనాభా పెరుగుదల నియంత్రణలో ఉండటం. ఒక్క మాటలో చెప్పాలంటే ఉత్తరాది పరిస్థితులు మొత్తంగానే ఇందుకు విరుద్ధం.

అందువల్లనే గతంలో కేంద్ర ప్రణాళికా సంఘం 'బిమారూ' (వ్యాధిగ్రస్థ) రాష్ట్రాలుగా ప్రకటించినవన్నీ ఉత్తరాదివే అయ్యాయి. ఆ పరిస్థితి కొన్ని దశాబ్దాలు గడిచినా మారలేదు.

గమనించవలసిందేమంటే వెనుకబడిన రాష్ట్రాలను ఆదుకోవాలనే పేరిట కేంద్రం ఈ దశాబ్దాల పొడవునా పెద్ద ఎత్తున అదనపు నిధులు కేటాయిస్తున్నా, దక్షిణాది నుంచి పన్నుల ఆదాయం మళ్ళిస్తున్నా, దక్షిణ రాష్ట్రాలకు కేంద్ర నిధులను అక్కడి అభివృద్ధి నత్తనడకనే సాగుతున్నది. ఇందుకు కారణం పైన అనుకొన్నట్లు ఎడతెగని అసమర్థ పాలన. ఒక దేశంలోని వెనుకబడిన రాష్ట్రాలను ముందుకు తెచ్చేందుకు అభివృద్ధి చెందిన రాష్ట్రాల నుంచి కొన్ని నిధులను మళ్ళించడం అవసరమనే సూత్రీకరణలో యథాతథంగా ఆక్షేపించవలసిందేమీ లేదు. కనుకనే ఈ మళ్ళింపులకు దక్షిణ రాష్ట్రాలు చాలా కాలం మౌనంగా అంగీకారం తెలిపాయి. కాని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమర్థవంతమైన పాలనతో ముందడుగు వేసేందుకు బదులు ఉత్తరదేశం అదే ఊబిలో కొనసాగుతూ వస్తున్నది. కనీసం కేంద్రమైనా గత కాంగ్రెస్ పాలనలో గాని, తర్వాత బిజెపి హయాంలో గాని పరిస్థితిని చక్కదిద్దడంలో విఫలమయ్యాయి.

అందువల్ల దక్షిణాది రాష్ట్రాలపై భారం ఒక అంతులేని కథగా మారింది. తాము సమర్థవంతంగా పాలించుకొని అభివృద్ధి చెందుతున్నందుకు "ఈ శిక్షను" ఇంకా ఎంత కాలం అనుభవించాలి? అసలు ఎందుకు అనుభవించాలి? అన్న ప్రశ్నలు దక్షిణాదిన కొంత కాలం క్రితం వరకు మందకొడిగా ఉండి, ఇటీవల ఉచ్ఛ స్వరంలో వినవస్తున్నాయి. గతంలో తెలంగాణ, తమిళనాడు, కేరళ పలు మార్లు ఈ అంశం లేవనెత్తాయి. నిధుల మళ్ళింపు ఒకటి కాగా, కేంద్ర నిధులలో కోత రెండవది. ఒక దశలోనైతే తమిళనాడు, దక్షిణ రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సమావేశం ఏర్పాటు చేసి, దక్షిణాది యూనియన్ స్థాపనకు ప్రయత్నించింది. ఇటీవల కర్నాటకలో కాంగ్రెస్ అధికారానికి రావడంతో వారు కూడా ఈ వాదనలతో స్వరం కలుపుతున్నారు. తెలంగాణలో కొత్తగా గెలిచిన కాంగ్రెస్ కూడా ముందుకు రాగలదేమో చూడాలి. ఢిల్లీలో నిరసన కార్యక్రమాల సందర్భంగా సిద్దరామయ్య, విజయన్‌లు మాట్లాడుతూ, తాము ఉత్తర, దక్షిణ దేశాల మధ్య విభేదాలు సృష్టించేందుకు గాని, విభజనకు గాని ప్రయత్నించడం లేదని, తమ పట్ల వివక్ష చూపవద్దని మాత్రమే కోరుతున్నామని స్పష్టం చేశారు.

అయితే, ముఖ్యమంత్రి స్థాయి వారు తమ రాష్ట్రాలలో ఉండి ఈ మేరకు ప్రకటనలు చేయడానికి, స్వయంగా దేశ రాజధానికి వెళ్ళి జంతర్‌మంతర్ వంటి నిరసనల కేంద్రం వద్ద ఆందోళన చేయడానికి గల తేడా ఏమిటో చెప్పనక్కర లేదు.

ఈ విధంగా దీర్ఘకాలంగా నలుగుతున్న ఈ ప్రశ్నకు సహేతుకమైన సమాధానాన్ని కనుగొని పరిస్థితిని సరిదిద్దవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై వుంటుంది. కాని అందుకు బదులు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, తాము ఆర్థిక సంఘం సిఫారసులను తు.చ తప్పకుండ అమలు పరుస్తున్నామని సర్ది చెప్పబోయారు. కాని వాస్తవం ఏమంటే, ఆర్థిక సంఘం సిఫారసుల వెనుక కేంద్ర మంత్రాంగాలు, నిధుల బదిలీ ప్రాతిపదిక నిర్ణయాలు వుంటాయి. లేనిదే సంపన్న రాష్ట్రాల రాబడులను కొరత రాష్ట్రాలకు దశాబ్దాల తరబడి మళ్ళించడం జరగదు. ఇది చాలదన్నట్లు కేంద్రం బుధవారం నాడు కేరళకు ఆర్థిక క్రమ శిక్షణ లేదని ఆరోపిస్తూ సుప్రీం కోర్టు ముందు ఒక పత్రం దాఖలు చేసి, అసలు ప్రశ్నలను దాట వేసేందుకు ప్రయత్నించింది.

అదే రోజున ప్రధాని మోడీ లోక్‌సభలో మరొక చతురమైన వాదన చేశారు. జాతీయ నిధులపై రాష్ట్రాలు రాజకీయం చేస్తున్నాయని అది సరి కాదని అన్నారు. "మా పన్నులు, మా నిధులు అంటున్నారు. అదేమి భాష? దేశమంతా ఒకే శరీరం. ఏ భాగం పని చేయకున్నా అంగ వైకల్యం ఏర్పడుతుంది. హిమాలయాల నీటిని, మరొక రాష్ట్రం బొగ్గును ఇతర రాష్ట్రాలకు ఇవ్వబోమంటే ఏమవుతుంది?" అంటూ ప్రశ్నించారు. ఇది స్థూలంగా వినేందుకు సమంజసంగానే తోస్తుంది. కాని పైన చర్చించినట్లు ఉత్తరాది రాష్ట్రాల ఎడతెగని దశాబ్దాల అసమర్థ పాలనకు దక్షిణ రాష్ట్రాలు ఎందుకు మూల్యం చెల్లించాలనే ప్రశ్నకు ఇది సమాధాన మవుతుందా? కనుక, ఈ మౌలిక ప్రశ్నలకు జవాబులను మౌలిక స్థాయిలోనే కొనుగొనవలసి వుంటుంది. పులి మీద పుట్ర అన్నట్లు ఇటీవల మరొక తీవ్ర సమస్య ముందుకు వచ్చింది. జనాభాను సమర్థంగా నియంత్రిస్తున్నందున దక్షిణాదిన జనాభా ఒక స్థాయికి పరిమితమవుతుండగా, అటువంటి నియంత్రణ లేక ఉత్తరాది జనాభా పెరిగిపోతున్నది. ఈ స్థితిలో లోక్‌సభ నియోజక వర్గాల పునర్విభజన జరిగినపుడు జనాభా ప్రాతిపదికన దక్షిణాది స్థానాలు ఇప్పటికన్నా తగ్గి ఉత్తరాది స్థానాలు పెరుగుతాయి. దక్షిణాది నాయకుల భయాలకు, తీవ్ర వ్యతిరేకతలకు ఇది మరొక ముఖ్య కారణమవుతున్నది. ఈ భయాలు తొలగించేందుకు మోడీ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదు. ఒక వైపు ఇది, మరొక వైపు ఆర్థికం కలిసి సమస్య బాగా జటిలమవుతున్నది.

# రేవంత్ సిఎంగా రాజీనామా చేస్తే...



హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ రిపేర్ సాధ్యమేనని ఇంజనీర్లు చెబుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే మేడిగడ్డ పునరుద్ధరణ చేయాలని మాజీమంత్రి, బిఆర్ఎస్ అగ్రనాయకులు టి.హరీశ్‌రావు డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డికి ఆ పని చేతకాకపోతే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని అన్నారు. రేవంత్‌రెడ్డికి చేతకాదు అని ఒప్పుకుని సిఎం పదవికి రాజీనామా చేస్తే తాను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధణ చేసి చూపిస్తానని హరీశ్‌రావు సవాల్ విసిరారు. ప్రభుత్వం మేడిగడ్డ పునరుద్ధరణపై దృష్టి పెట్టకుండా రాజకీయాలు చేస్తోందని ధ్వజమెత్తారు.

మేడిగడ్డ బ్యారేజీ కుంగడాన్ని ప్రభుత్వం భూతద్దంలో చూపుతోందని, కాళేశ్వరం ప్రాజెక్ట్ మొత్తం కూలిపోయేలా కాంగ్రెస్ సర్కార్ కుట్ర రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో బుధవారం ఎంఎల్ఎలు పాడి కౌశిక్‌రెడ్డి, చింత ప్రభాకర్, బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఎంఎల్ఎ హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీపై దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అంటే ఒక్క మేడిగడ్డ బ్యారేజీ మాత్రమే అనేలా కాంగ్రెస్ ప్రభుత్వం మాట్లాడుతోందని మండిపడ్డారు. మేడిగడ్డతో కాళేశ్వరం ప్రాజెక్ట్ మొత్తం కుంగిపోయిందనేలా కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓ రెండు, మూడు ఎంపి సీట్ల కోసం వరద, బురద రాజకీయాలకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు.

**కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయిని..**

కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయిని.. రేపటి తెలంగాణ ప్రజలకు కాళేశ్వరం ప్రాజెక్టు జీవధార అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇవాళ భూముల్లో పెరిగిన ఊటలు, ఉబికివస్తున్న బోరు బావులు కాళేశ్వరం ప్రాజెక్టు ఫలితాలు అని చెప్పారు. కూడవెల్లి, హల్దీవాగు, రంగనాయక సాగర్, కొండపోచమ్మ సాగర్ కింద పచ్చని పంటలు కనబడుతున్నాయంటే అది కాళేశ్వరం ఫలితమే అని పేర్కొన్నారు. నిజానికి కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంపు హౌజ్‌లు, 203 కిలో మీటర్ల టన్నెల్స్, 1531 కిలో మీటర్ల గ్రావిటీ కెనాల్స్, 98 కి.మీ. ప్రెజర్ మెయిన్స్, 141 టిఎంసిల సామర్థ్యం కలిగిన రిజర్వాయర్లు.. వీటన్నింటి సమూహమే కాళేశ్వరం అని వివరించారు. ప్రభుత్వం మేడిగడ్డకు ఎంఎల్ఎలను తీసుకుపోయినప్పుడు మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌ను చూపిస్తే బాగుండేదని వ్యాఖ్యానించారు. కోడిగుడ్డు మీద ఈకలను పీకిన చందంగా, బురద రాజకీయాలకు సిఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మండిపడ్డారు.

**గతంలో పిల్లర్లు, బ్యారేజీలు కొట్టుకుపోలేదా?**

మేడిగడ్డ బ్యారేజీలో పిల్లర్లు కుంగిపోయినంత మాత్రాన దాని భూతద్దంలో పెట్టి చూపిస్తున్నామని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం ప్రాజెక్ట్‌ను డ్యామేజ్ చేయాలని దుష్ట పన్నాగానికి రాష్ట్ర ప్రభుత్వం పాల్పడుతోందని విమర్శించారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తాము ఏ విచారణకైనా సిద్ధమని అసెంబ్లీలో చెప్పామని, దోషులను కఠినంగా శిక్షించాలని చెప్పామని, అయితే వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని కోరామని తెలిపారు. ప్రభుత్వం పునరుద్ధరణ మీద దృష్టి పెట్టకుండా దుష్ట రాజకీయాలకు పాల్పడుతోందని మండిపడ్డారు. గత చరిత్రలో ఇలాంటి ఘటనలు జరగలేదన్నట్టు చేస్తున్నారని విమర్శించారు.

ఉమ్మడి రాష్ట్రంలో 1958లో కడెం ప్రాజెక్టు కట్టగానే గేట్లతో సహా కొట్టుకుపోతే, తిరిగి పునరుద్ధరించారని, తర్వాత 1995లో కట్ట మొత్తం కొట్టుకుపోయిందని చెప్పారు. 1981, 1999లో సింగూరు డ్యాం పాక్షికంగా కొట్టుకుపోయిందని, 2010లో ఎల్లంపల్లి బ్యారేజీ స్పిల్ వే కొట్టుకుపోయిందని, 2004లో సాత్నాల ప్రాజెక్టు హెడ్ రెగ్యులేటర్ కొట్టుకుపోయిందని తెలిపారు. పులిచింతల ప్రాజెక్టు గేట్లు ఇవాళ్టికి కొట్టుకుపోయాయని అన్నారు. కాంగ్రెస్ హయాంలో పంజాగుట్టలో ఫ్లై ఓవర్ కడుతుంటే కూలిపోయిందని, ఆ సంఘటనలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. పోలవరంలో డయాఫ్రేమ్, గైడ్ వాల్స్ కొట్టుకుపోయాయని, కాంగ్రెస్ ప్రభుత్వంలో రాయలసీమలో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయిందని చెప్పారు. ఏదైనా మేజర్ ప్రాజెక్టు నిర్మించినప్పుడు ఇలాంటి ఘటనలు జరిగితే చర్యలు తీసుకుంటారని, రైతాంగానికి నష్టం జరగకుండా పునరుద్ధరణ చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. కానీ ఈ ప్రభుత్వం కాళేశ్వరం మీద దుష్ప్రచారం చేస్తోందని హరీశ్‌రావు మండిపడ్డారు.

# నారా లోకేశ్‌కు ఫ్లయింగ్ కిస్ ఇచ్చిన రామ్ గోపాల్ వర్మ.. చంద్రబాబుకు థ్యాంక్స్ కూడా!



ఎన్ని వ్యూహాలు పన్నినప్పటికీ రామ్‌గోపాల్ వర్మ వ్యూహం చిత్రానికి బ్రేకులు పడలేదు. అన్ని అడ్డంకులను దాటుకుని ఈ నెల 23న ప్రేక్షకుల ముందుకొచ్చేందుకు సిద్ధమవుతోంది. దీని సీక్వెల్‌గా తెరకెక్కిన శపథం సినిమా కూడా వారం రోజుల వ్యవధిలోనే థియేటర్లలోకి రాబోతుంది. ఈ క్రమంలో మంగళవారం నాడు లేటెస్ట్ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఈ విషయాన్ని ఆర్జీవీ తన ట్విట్టర్ (ఎక్స్) ఖాతా ద్వారా తెలియజేశారు. దీనికి డబుల్ డోస్ ట్రైలర్ అంటూ క్యాప్షన్ కూడా ఇచ్చారు. కాగా, ట్రైలర్ రిలీజ్ సందర్భంగా ఏర్పాటు చేసిన ఒక ఈవెంట్‌లో రామ్‌గోపాల్ వర్మ మాట్లాడుతూ.. నారా లోకేశ్‌కు ఫ్లయింగ్ కిస్ ఇచ్చారు. వ్యూహం చిత్ర ప్రమోషన్‌లో భాగంగా ఏర్పాటు చేసిన ఓ ఈవెంట్‌లో ఆర్జీవీ మాట్లాడుతూ.. మీడియా మిత్రులు ఎవరికీ థ్యాంక్స్ చెప్పను కానీ.. తన ప్రియ మిత్రుడు నారా లోకేశ్‌కు థ్యాంక్స్ చెబుతానని అన్నాడు. ఇవాళ తను, దాసరి కిరణ్ కుమార్ మొహాలు చిరునవ్వుతో కళకళలాడిపోతుంది అంటే అది లోకేశ్ దయవల్లే అని పేర్కొన్నాడు. ఇక్కడ ఇన్ని కెమెరాలు ఉన్నాయని.. అందులో ఏదో ఒక కెమెరాలో తన ఫేస్ చూస్తాడని ఆశిస్తున్నానని అంటూనే లోకేశ్‌కు థ్యాంక్స్ చెప్పాడు. అంతేకాకుండా ఒక కిస్ కూడా ఇచ్చాడు. ఆ తర్వాత లోకేశ్ తెలివి కారణంగానే తాను సంతోషంగా ఉన్నానని అసలు విషయాన్ని వివరించాడు. ‘ నేను, కిరణ్ ఈ సినిమాను డిసెంబర్‌లో రిలీజ్ చేద్దామని అనుకున్నాం. కానీ లోకేశ్ పిటిషన్ వేయడం వల్ల సినిమా వాయిదా పడింది. నేను ఇప్పుడు హ్యాపీగా ఉన్నా.. లోకేశ్ తన వ్యూహం పన్ని సినిమాను ఆపేయాలని అనుకున్నారు. డిసెంబర్‌లో సినిమా రిలీజై ఉంటే ఈపాటికి అందరూ మరిచిపోయేవారు. కానీ తానే లాగి లాగి ఎలక్షన్ దగ్గరకు తీసుకొచ్చాడు. ఇదే అతని గ్రేట్ తెలివి.’ అంటూ నారా లోకేశ్‌ను ఆర్జీవీ ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా నారా లోకేశ్ చంద్రబాబుకు కూడా థ్యాంక్స్ చెప్పారు.





## నేరుగా ఓటీటీలోకి వస్తున్న సారా అలీఖాన్

# ‘ఏ వతన్ మేరే వతన్’




బాలీవుడ్ నటి సారా అలీఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ‘ఏ వతన్ మేరే వతన్.() ఈ సినిమాకు కణ్ణన్ అయ్యర్ దర్శకత్వం వహిస్తుండగా.. బాలీవుడ్ డైరెక్టర్ కరణ్ జోహార్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే కంప్లీట్ చేసుకోగా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. అయితే ఈ సినిమాను మొదట సెప్టెంబర్ 30న విడుదల చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అనుకోని కారణాల వల్ల వాయిదాపడింది. అయితే తాజాగా ఈ మూవీకి సంబంధించిన మరో అప్‌డేట్‌ను ఇచ్చారు మేకర్స్. ఈ మూవీని థియేటర్‌లో కాకుండా నేరుగా ఓటీటీలో విడుదల చేస్తున్నారు. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమాను ఈ సినిమాను వరల్డ్ రేడియో డే సందర్భంగా మార్చి 21 నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్లు ప్రకటించారు. దీనికి సంబంధించి ఒక గ్లింప్స్ కూడా రిలీజ్ చేశారు. ఇక ఈ సినిమా కథ విషయానికి వస్తే.. క్విట్ ఇండియా నేపథ్యంలో తెరకెక్కుతున్నట్లు తెలుస్తుంది. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో కమ్యూనిటి రేడియో స్టేషన్‌లను ఏర్పాటు చేసి.. ఉద్యమకారుల్లో ఉత్తేజం నింపిన ఉషా మెహతా అనే మహిళ జీవిత కథ ఆధారంగా ఈ సినిమా రానున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మి, సచిన్ ఖేడ్కర్, అభయ్ వర్మ, స్పార్ష్ శ్రీవాత్సవ, అలెక్స్ ఓ నేలి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.





## నా ఫస్ట్ సీరియల్‌కే నంది అవార్డు వచ్చింది...

# కానీ ఇంకా ఇవ్వలేదు..

### ఏపీ ఎన్నికల వేళ జబర్దస్త్ రోహిణి పోస్టు వైరల్

కమెడియన్ రోహిణి గురించి తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. సీరియల్ నటిగా ఇండస్ట్రీలోకి వచ్చిన రోహిణి.. జబర్దస్త్ కామెడీ షోతో అందరి ఫేవరేట్‌గా మారింది. ఆ తర్వాత బిగ్‌బాస్ హౌస్‌లోకి కూడా ఎంట్రీ ఇచ్చి మరింత దగ్గరైంది. ఇప్పుడు సినిమాలు, వెబ్ సిరీస్‌లతో ఫుల్ బిజీగా మారిపోయిన రోహిణి.. సోషల్‌మీడియాలో రీసెంట్‌గా చేసిన ఓ పోస్టు ఇప్పుడు వైరల్‌గా మారింది. సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ఏపీ ప్రభుత్వంపైనే రోహిణి సెటైర్లు వేసిందని తెగ ప్రచారం జరుగుతోంది. 2014 సంవత్సరానికి సంబంధించిన నంది అవార్డులను 2018లో అప్పటి ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఆ సమయంలో కొంచెం ఇష్టం కొంచెం కష్టం సీరియల్‌లో తన నటనకు గానూ రోహిణిని బెస్ట్ టీవీ కమెడియన్ అవార్డు వరించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిలిం టెలివిజన్ అండ్ థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఓ లెటర్‌ను కూడా రోహిణికి పంపించింది. తొందరలోనే నంది అవార్డుల వేడుక నిర్వహించి అవార్డుతో పాటు పది వేల నగదు బహుమతిని అందజేస్తామని లేఖలో పేర్కొంది. ఈ లెటర్‌నే తాజాగా జబర్దస్త్ రోహిణి ఇన్‌స్టాగ్రామ్ వేదికగా షేర్ చేసింది. నా ఫస్ట్ సీరియల్‌కు నంది అవార్డు వచ్చింది. కానీ ఇప్పటివరకు నాకు అది అందలేదు. నా కెరీర్‌లో కొంచెం ఇష్టం కొంచెం కష్టం సీరియల్ ఒక మంచి జ్ఞాపకం. గతంలో నేను సాధించిన దాన్ని కేవలం ఇలా షేర్ చేయాలని అనుకుంటున్నా అని పోస్టు చేసింది. ఈ పోస్టు క్షణాల్లోనే వైరల్‌గా మారింది. చాలామంది నంది అవార్డు వరించినందుకు రోహిణిని ప్రశంసిస్తున్నారు. అయితే.. ఏపీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో రోహిణి ఈ పోస్టు చేయడంతో దీన్ని చాలామంది నెటిజన్లు రాజకీయంగానే చూస్తున్నారు. అప్పుడెప్పుడో అవార్డులు ప్రకటించి ఇవ్వకపోతే.. ఇప్పుడు ఎందుకు పోస్టు చేస్తున్నావ్ అని ప్రశ్నిస్తున్నారు. ఎలక్షన్ టైమ్ కదా అని గుర్తుకువస్తాయి అని మరికొందరు కామెంట్లు పెడుతున్నారు.



# బయో-కెమిస్ట్రీ రీ ఏజెంట్ల కోసం పేటెంట్‌కు దరఖాస్తు



**ముంబయి :** లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ యొక్క గ్లోబల్ హెల్త్కేర్ విభాగం అయిన లార్డ్స్మెడ్, ట్రైగ్లిజరైడ్స్, యూరిక్ యాసిడ్, ఆల్కలీన్ ఫాస్ఫేటేస్, బిలిరుబిన్, కాల్షియం (ఆర్సెనాజో), క్రియేటినిన్, గ్లూకోజ్, సీరం గ్లుటామిక్ పైరువిక్ ట్రాన్సమినేస్ అస్పార్టేట్ అమినోట్రాన్స్ ఫెరాస్, అలనైన్ అమినోట్రాన్స్ఫరేస్, టోటల్ ప్రొటీన్ కోసం 10 ప్రపంచ స్థాయి రీ-ఏజెంట్ మరియు డయాగ్నస్టిక్ టెస్టింగ్ కిట్ల సెట్ను విడుదల చేసింది. ఈ రీ-ఏజెంట్, డయాగ్నొస్టిక్ టెస్ట్ కిట్లు 99.7 శాతం ఖచ్చితత్వం, అత్యధిక స్థాయి సున్నితత్వం, 24 నెలల షెల్ఫ్-లైఫ్, ప్రత్యేకమైన ప్యాకేజింగ్ మరియు సరసమైన ధరలతో వస్తాయి. లార్డ్స్మెడ్ ఈ రీ-ఏజెంట్ మరియు డయాగ్నస్టిక్ టెస్టింగ్ కిట్లను మహారాష్ట్రలోని దాని తయారీ కేంద్రంలో తయారు చేస్తుంది. ఈ కిట్లను 300 మందికిపైగా డీలర్లతో కూడిన డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ ద్వారా పాథలాజికల్ ల్యాబ్లు, హాస్పిటల్స్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్లకు అందుబాటులో ఉంచుతుంది. లార్డ్స్మెడ్ ఈ కిట్లను ఇండియా, సార్క్, ఆఫ్రికన్ మరియు తూర్పు యూరప్ దేశాలలో సరఫరా చేయడం ద్వారా రెండేళ్లలో రూ. 200 కోట్ల విలువైన ఆదాయాన్ని ఆర్జించాలని లక్ష్యంగా పెట్టుకుంది. లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఎండి, సీఈఓ సచ్చిదానంద్ ఉపాధ్యాయ్ మాట్లాడుతూ.. 'దీర్ఘకాలిక మరియు అంటు వ్యాధుల ప్రాబల్యం, పెరుగుతున్న అవగాహన నేపథ్యంలో సరసమైన, నాణ్యమైన రీ-ఏజెంట్, డయాగ్నస్టిక్ కిట్ల కోసం భారతదేశంలో డిమాండ్ క్రమంగా పెరుగుతోంది. భారతీయ పేటెంట్లు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందినందున, గ్లోబల్ మార్కెట్లలో సులభంగా ఆమోదం పొందేందుకు మేము మా కిట్ల కోసం భారతదేశ పేటెంట్లను దాఖలు చేసాము. మా బలమైన ఉత్పాదక సామర్థ్యం, దేశీయ గ్లోబల్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్తో, నాణ్యమైన డయాగ్నస్టిక్ కిట్ల కోసం పెరుగుతున్న డిమాండ్ను తీర్చడానికి మేము కృషి చేస్తున్నాము%ా%' అని అన్నారు. లార్డ్స్మెడ్ ఈ కిట్లను ఇండియా, సార్క్, ఆఫ్రికన్ మరియు తూర్పు యూరప్ దేశాలలో సరఫరా చేయడం ద్వారా రెండేళ్లలో రూ. 200 కోట్ల విలువైన ఆదాయాన్ని ఆర్జించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## స్పైస్జెట్లో 15శాతం మంది ఉద్యోగులపై వేటు..!




**న్యూఢిల్లీ :** పొదుపు చర్యల్లో భాగంగా విమానయాన సంస్థ స్పైస్జెట్ భారీగా ఉద్యోగులను తొలగించడానికి కసరత్తు చేస్తోంది. గత కొద్ది నెలలుగా ఉద్యోగులకు వేతనాల చెల్లింపుల్లో జాప్యం, ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో నిర్వహణ వ్యయాలను తగ్గించుకోవాలని భావిస్తోన్నట్లు రిపోర్టులు వస్తున్నాయి. స్పైస్జెట్లో ప్రస్తుతం దాదాపు 9000 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. 30 విమానాలను నిర్వహిస్తుంది. వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగా ఉద్యోగులను తొలగించక తప్పడం లేదని స్పైస్జెట్ వర్గాలు తెలిపాయి. ఆర్థిక కష్టాల్లో కూరుకుపోయిన నేపథ్యంలో దాదాపు 1,350 మందిని తీసివేయనుంది. ఇది మొత్తం సిబ్బందిలో 15 శాతానికి సమానం. జనవరి నెల వేతనం ఇప్పటికీ కొంతమందికి చెల్లించలేదని తెలుస్తోంది. ఇటీవల అమెజాన్, అల్ఫాబెట్, మైక్రోసాఫ్ట్, స్నాప్చాట్, ఈబే తదితర సంస్థలు భారీగా ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే. అమెరికాకు చెందిన టెక్ దిగ్గజం సిస్కో భారీగా కొలువుల కోతకు సిద్ధం అయ్యింది. వచ్చే వారం నుంచి వేలాది మంది ఉద్యోగులపై సిస్కో వేటు వేయనుందని సమాచారం.

## పేటియంపై చర్యలను వెనక్కి తీసుకోలేం..!




ముంబయి : పేటియం పేమెంట్ బ్యాంక్‌పై చర్యలు కొనసాగుతాయని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ స్పష్టం చేశారు. పేటియంపై ఆర్‌బిఐ నియంత్రణ చర్యల్ని సమీక్షించేది లేదని శనివారం పేర్కొన్నారు. ఫిబ్రవరి 29 నుంచి పేటియం పేమెంట్ బ్యాంక్ లిమిటెడ్ (పిపిబిఎల్) డిపాజిట్లు సేకరించకూడదని, రుణాలు జారీ చేయరాదని ఆర్‌బిఐ ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. వినియోగదారుల ఖాతాలు, ప్రీ పెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్‌లు, వాలెట్‌లు, ఫాస్టాట్యాగ్‌లు, నేషనల్ కామన్ మొబిలిటీ (ఎన్‌సిఎంసి) కార్డులు తదితరాల్లో క్రెడిట్ లావాదేవీలు లేదా టాప్‌అప్‌లు చేయకూడాదని స్పష్టం చేసింది. ఈ దెబ్బతో పేటియం షేర్లు పాతాలానికి పడిపోతున్నాయి. మరోవైపు పేటియం ఖాతాదారులు సగానికి పైగా జారి పోయారు. ఇతర చెల్లింపు వేదికలను ఆశ్రయిస్తున్నారు. పిపిబిఎల్‌పై ఆంక్షల నేపథ్యంలో శనివారం రిజర్వ్ బ్యాంక్ సెంట్రల్ బోర్డు 606వ సమావేశంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. దీనికి శక్తికాంత దాస్ హాజరయ్యారు. భేటీ వివరాలను శక్తికాంత దాస్ మీడియాకు వెల్లడించారు.

## నెలకు రూ.36తో రూ.2 లక్షల బీమా..
## మోడీ సర్కార్ అద్భుతమైన స్కీమ్



భారతదేశంలో ఖరీదైన బీమా ప్రీమియంల కారణంగా చాలా మంది బీమాను కొనుగోలు చేసేందుకు వెనుకాడుతుంటారు. కరోనా తర్వాత బీమా ప్రీమియంలు కూడా పెరిగిపోయాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కొన్ని చౌక బీమా పాలసీలను అందుబాటులోకి తీసుకువస్తోంది. కేంద్ర ప్రభుత్వం తీసకువచ్చిన ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కూడా వీటిలో ఒకటి. ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి పథకం వార్షిక ప్రీమియం కేవలం రూ. 436. నెలవారీగా చూస్తే కేవలం రూ. 36 మాత్రమే ఉంటుంది. ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో జీవిత బీమా కవరేజీని అందించడమే ఈ పథకం లక్ష్యం. అయితే ఈ పథకాన్ని ప్రారంభించినప్పుడు కేవలం రూ. 330 ప్రీమియంతోనే పాలసీని అందించేవారు. ఇప్పుడు ఆ ప్రీమియంను రూ. 436కు పెంచారు. ఈ పథకం బీమా చేసిన వ్యక్తి మరణిస్తే కుటుంబానికి రూ. 2 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తుంది కేంద్ర ప్రభుత్వం. ఈ పాలసీని కొనుగోలు చేయడానికి, మీ కనీస వయస్సు 18 సంవత్సరాలు. అయితే గరిష్ట వయస్సు 55 సంవత్సరాలుగా నిర్ణయించారు. ఈ పథకాలు జూన్ 1 నుంచి మే 31 మధ్య ప్రాతిపదికన అమలవుతుంది. అయితే ఈ స్కీమ్‌ల ప్రయోజనాలను పొందాలంటే బ్యాంకు అకౌంట్ ఉండతం తప్పనిసరి. ప్రీమియం చెల్లించే సమయంలో బ్యాంక్ ఖాతా మూసివేయడం లేదా ఖాతాలో తగినంత బ్యాలెన్స్ లేకపోవడం వల్ల బీమా రద్దు చేయవచ్చని గుర్తించుకోండి.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధర.....!



ఇటీవల బంగారం ధరల్లో పెద్దగా మార్పు కనిపించడం లేదు. అలా అనీ పెద్దగా తగ్గుదుల కూడా కనిపించడం లేదు. ప్రస్తుతం భారత దేశంలో పెళ్లిళ్ల సీజన్ ఉన్న నేపథ్యంలో బంగారానికి డిమాండ్ పెరిగింది. ఈ కారణంతో బంగారం అమ్మకాలు భారీగా పెరుగుతున్నాయి. అయితే ఈ క్రమంలోనే తాజాగా మంగళవారం బంగారం ధరలో కాస్త తగ్గుదల కనిపించింది. అయితే ఈ తగ్గుదల చాలా స్వల్పమే అని చెప్పాలి. 10 గ్రాముల బంగారంపై కేవలం రూ. 10 తగ్గింది. మరి నేడు దేశ వ్యాప్తంగా పలు ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు చూద్దాం.. దేశ రజాధాన్యి ఢిల్లీలో మంగళవారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 57,840కాగా, 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 63,090 వద్ద కొనసాగుతోంది. అలాగే దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 57,690గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 62,940 వద్ద కొనసాగుతోంది. ఇక చెన్నైలో 22 క్యారెట్ల గోల్డ్ ర. 58,290, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 63,590గా ఉంది. బెంగళూరులో మంగళవారం 22 క్యారెట్ల బంగారం ధర రూ. 57,690గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 62,940 వద్ద కొనసాగుతోంది. మంగళవారం హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 57,690గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 62,940 వద్ద కొనసాగుతోంది. అదే విధంగా విజయవాడలోనూ 22 క్యారెట్ల బంగారం ధర రూ. 57,690గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 62,940 వద్ద కొనసాగుతోంది. విశాఖపట్నంలోనూ ఇదే ధరలు కొనసాగుతున్నాయి. బంగారం ధరలో తగ్గుదల కనిపిస్తే వెండి ధర మాత్రం పెరిగింది. దేశంలోని దాదాపు అన్ని ప్రధాన నగరాల్లో వెండి ధరలో పెరుగుదల కనిపించింది. కిలో వెండిపై మంగళవారం రూ. 100 పెరిగింది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో మంగళవారం కిలో వెండి ధర రూ. 75,600కి చేరింది. అలాగే చెన్నలో అత్యధికంగా రూ. 77,100 వద్ద కొనసాగుతోంది. ముంబయిలో కిలో వెండి ధర రూ. 75,600గా ఉండగా, కోల్‌కతాలోనూ ఇదే ధర కొనసాగుతోంది. ఇక తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే హైదరాబాద్‌తో పాటు విజయవాడ, విశాఖపట్నంలో మంగళవారం కిలో వెండి దర రూ. 77,100 వద్ద కొనసాగుతోంది. మరి నేడు దేశ వ్యాప్తంగా పలు ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు చూద్దాం.. దేశ రజాధాన్యి ఢిల్లీలో మంగళవారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 57,840కాగా, 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 63,090 వద్ద కొనసాగుతోంది.

## ఎర్రసముద్రంలో సంక్షోభంతో..
## ఖర్చులు పెరుగుతాయంటున్న మారుతి.. ఆడీ.. ఎందుకంటే......?!




ఎర్ర సముద్రంలో నెలకొన్న సంక్షోభంపై ప్రముఖ కార్ల తయారీ సంస్థలు మారుతి సుజుకి, ఆడి ఆందోళన వ్యక్తం చేశాయి. తమ కంపెనీల వ్యయం పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయని పేర్కొన్నాయి. 'ఎర్ర సముద్రంలో సంక్షోభంతో లాజిస్టిక్ సమస్యలు తలెత్తాయి. దీన్ని అధిగమించేందుకు రవాణా మార్గాలను మార్చాలి వస్తుంది. ఎగుమతి-దిగుమతుల్లో సాధారణ ప్రక్రియ. ఎర్ర సముద్రంలో సంక్షోభం వల్ల రవాణా నౌకల రాకపోకల్లో ఆలస్యం వల్ల కార్ల డెలివరీలో జాప్యం జరుగుతుండవచ్చు. కానీ విదేశాలకు ఎగుమతిపై పెద్ద ప్రభావం చూపకపోవచ్చు' అని మారుతి సుజుకి కార్పొరేట్ వ్యవహారాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాహుల్ భారతి చెప్పారు. ఆఫ్రికా ఖండ దేశాల్లో తమ అవకాశాలు మెరుగవుతున్నాయని రాహుల్ భారతి తెలిపారు. వివిధ దేశాలతో కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం వల్ల తమకు సుంకాల నుంచి రిలీఫ్ లభించే అవకాశం ఉందన్నారు. గతేడాది 2.7 లక్షల కార్లను ఎగుమతి చేసిన మారుతి సుజుకి.. వచ్చే పదేండ్లలో 7.5 లక్షల కార్లు ఎగుమతి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నది. జర్మనీ కార్ల తయారీ సంస్థ ఆడి కూడా ఎర్ర సముద్రంలో పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసింది. భారత్‌లో కార్ల డెలివరీ ఆలస్యం అవుతున్నదని పేర్కొంది. త్వరలోనే పరిస్థితులు చక్కబడవచ్చునని ఆశాభావం వ్యక్తం చేసింది. వివిధ దేశాలతో కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం వల్ల తమకు సుంకాల నుంచి రిలీఫ్ లభించే అవకాశం ఉందన్నారు. గతేడాది 2.7 లక్షల కార్లను ఎగుమతి చేసిన మారుతి సుజుకి.. వచ్చే పదేండ్లలో 7.5 లక్షల కార్లు ఎగుమతి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నది.

## పీఎఫ్ ఖాతాదారులకు తీపికబురు...




**న్యూఢిల్లీ :** లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) వడ్డీ రేటును మూడేండ్ల గరిష్ఠస్థాయికి పెంచింది. మార్చి 31తో ముగిసే ఆర్థిక సంవత్సరానికి ప్రావిడెంట్ ఫండ్ నిధులపై 8.25 శాతం వడ్డీ చెల్లించాలని నడిచే ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్‌వో) ట్రస్టీల కేంద్ర బోర్డు నిర్ణయించినట్టు కార్మిక శాఖ తెలిపింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖకు సిఫార్సుచేసింది. వడ్డీ రేట్ల పెంపుదల 8 కోట్ల మంది ఈపీఎఫ్ చందాదారులకు ప్రయోజనం చేకూరుతుంది. గత మూడేండ్లలో ఇదే అత్యధిక రేటు. 2019-20లో 8.5 శాతం వడ్డీని చెల్లించిన ఈపీఎఫ్‌వో 2020-21లో సైతం అదే రేటును కొనసాగించింది. అటుతర్వాత 2021-22లో వడ్డీ రేటును ఒకేసారి నాలుగు దశాబ్దాల కనిష్ఠస్థాయి 8.1 శాతానికి తగ్గించింది (1977-78లో 8 శాతం). 2022-23లో స్వల్పంగా పెంచి 8.15 శాతం చెల్లించింది. 2023-24 సంవత్సరానికి తాజాగా ప్రకటించిన 8.25 శాతం రేటు సిఫార్సు ఆర్థిక శాఖ చెంతకు వెళుతుంది. దానికి ఆమోదం అందుకున్న తర్వాత ఈపీఎఫ్ చందాదారుల పీఎఫ్ ఖాతాల్లో వడ్డీని జమచేస్తారు. కార్మిక, ఉపాధి శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ అధ్యక్షతన శనివారం జరిగిన ఈపీఎఫ్‌వో ట్రస్టీల బోర్డు 235వ సమావేశంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి వడ్డీ రేటును పెంచాలని నిర్ణయించినట్టు ప్రభుత్వ ప్రకటన తెలిపింది. ఆర్థిక శాఖ అనుమతి లభించిన తర్వాత కొత్త వడ్డీ రేటుపై గెజిట్ నోటిఫికేషన్ వెలువడుతుందని, ఆమోదిత రేటుపై వడ్డీని ఈపీఎఫ్‌వో చందాదారుల ఖాతాల్లో జమచేస్తుందని ప్రకటన వివరించింది. మార్చి 31తో ముగిసే ఆర్థిక సంవత్సరానికి ప్రావిడెంట్ ఫండ్ నిధులపై 8.25 శాతం వడ్డీ చెల్లించాలని నడిచే ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్‌వో) ట్రస్టీల కేంద్ర బోర్డు నిర్ణయించినట్టు కార్మిక శాఖ తెలిపింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖకు సిఫార్సుచేసింది. వడ్డీ రేట్ల పెంపుదల 8 కోట్ల మంది ఈపీఎఫ్ చందాదారులకు ప్రయోజనం చేకూరుతుంది.

# ఓ రెండు, మూడు ఎంపీ సీట్ల కోసం.. కాంగ్రెస్ పార్టీ బురద రాజకీయం చేస్తోంది : హరీశ్‌రావు




హైదరాబాద్ : ఇవాళ కాంగ్రెస్ పార్టీ ఓ రెండు, మూడు ఎంపీ సీట్ల కోసం వరద, బురద రాజకీయాలకు పాల్పడుతోంది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీపై దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

నిజానికి కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంపు హౌజ్‌లు, 203 కి.మీ. టన్నెల్స్, 1531 కి.మీ. గ్రావిటీ కెనాల్స్, 98 కి.మీ. ప్రెజర్ మెయిన్స్, 141 టీఎంసీల సామర్థ్యం కలిగిన రిజర్వాయర్లు.. వీటన్నింటి సమూహమే కాళేశ్వరం. మీరు మేడిగడ్డకు ఎమ్మెల్యేలను తీసుకుపోయినప్పుడు మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌ను చూయిస్తే బాగుండేది. కోడిగుడ్డు మీద ఈకలను పీకిన చందంగా, బురద రాజకీయాలకు సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది అని హరీశ్‌రావు మండిపడ్డారు.

**కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయిని..**

కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయిని.. రేపటి తెలంగాణ ప్రజలకు కాళేశ్వరం ప్రాజెక్టు జీవధార అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇవాళ భూముల్లో పెరిగిన ఊటలు, ఉబికివస్తున్న బోరు బావులు కాళేశ్వరం ప్రాజెక్టు ఫలితాలు. కూడవెల్లి, హల్దీవాగు, రంగనాయక సాగర్, కొండపోచమ్మ సాగర్ కింద వచ్చిన పంటలు కనబడుతున్నాయంటే అది కాళేశ్వరం ఫలితమే అని చెప్పారు.

**గతంలో పిల్లర్లు, బ్యారేజీలు కొట్టుకుపోలేదా..?**

మేడిగడ్డ బ్యారేజీలో పిల్లర్లు కుంగిపోయినంత మాత్రాన దాని భూతద్దంలో పెట్టి చూపిస్తున్నారు. మొత్తం ప్రాజెక్టను డ్యామేజ్ చేయాలని దుష్ట పన్నాగానికి రాష్ట్ర ప్రభుత్వం పాల్పడుతోంది. తీవ్రంగా ఖండిస్తున్నాం ఆ సంఘటనను అని తాము అసెంబ్లీలో ఇప్పటికే చెప్పాం. ఏ విచారణకైనా సిద్ధమని మేం అసెంబ్లీలో చెప్పాం. దోషులను కఠినంగా శిక్షించాలని చెప్పాం. కానీ పునరుద్ధరణ చర్యలు వెంటనే చేపట్టాలని కోరాం. కానీ ప్రభుత్వం పునరుద్ధరణ మీద దృష్టి పెట్టకుండా దుష్ట రాజకీయాలకు పాల్పడుతోంది. గత చరిత్రలో ఇలాంటి ఘటనలు జరగలేదన్నట్టు చేస్తున్నారు. మన ఉమ్మడి రాష్ట్రంలో 1958లో కడెం ప్రాజెక్టు కట్టగానే గేట్లతో సహా కొట్టుకుపోయింది. తిరిగి పునరుద్ధరించారు. తిరిగి 1995లో కట్ట మొత్తం కొట్టుకుపోయింది. 1981, 1999లో సింగూరు డ్యాం పాక్షికంగా కొట్టుకుపోయింది. 2010లో ఎల్లంపల్లి బ్యారేజీ స్పిల్ వే కొట్టుకుపోయింది. 2004లో సాత్నాల ప్రాజెక్టు హెడ్ రెగ్యులేటర్ కొట్టుకుపోయింది. పులిచింతల ప్రాజెక్టు గేట్లు ఇవాళ్టికి కొట్టుకుపోయాయి. కాంగ్రెస్ హయాంలో పంజాగుట్టలో ఫ్లై ఓవర్ కడుతుంటే కూలిపోయింది. ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. పోలవరంలో డయాఫ్రేమ్, గైడ్ వాల్స్ కొట్టుకుపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాయలసీమలో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయింది. ఏదన్న మేజర్ ప్రాజెక్టు నిర్మించినప్పుడు ఇలాంటి ఘటనలు జరిగితే చర్యలు తీసుకుంటారు. రైతాంగానికి నష్టం జరగకుండా పునరుద్ధరణ చర్యలు తీసుకుంటారు. కానీ ఈ ప్రభుత్వం కాళేశ్వరం మీద దుష్ప్రచారం చేస్తోంది అని హరీశ్‌రావు మండిపడ్డారు.

### బీజేపీ కార్యకర్తలకు, పోలీస్‌లకు మధ్య ఘర్షణ...

# బీజేపీ చీఫ్‌కు గాయాలు

కోల్‌కతా : పశ్చిమబెంగాల్ లోని ఉత్తర పరగణాల జిల్లాలో ఉన్న సందేశ్‌ఖాళీలో బీజేపీ కార్యకర్తలు, పోలీస్‌ల మధ్య తలెత్తిన ఘర్షణ హింసకు దారి తీసింది. తృణమూల్ కాంగ్రెస్ నాయకుల ఆగడాలకు బాధితులైన మహిళలను పరామర్శించడానికి బెంగాల్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సుకాంత మజుందార్ నేతృత్వంలో బీజేపీ కార్యకర్తలు బుధవారం గెస్ట్‌హౌస్ నుంచి సందేశ్ ఖాళీకి బయలుదేరారు. సందేశ్ కాలీలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున వీరిని పోలీస్‌లు అడ్డుకోవడంతో ఘర్షణ చెలరేగింది. ఈ ఘర్షణలో బీజేపీ చీఫ్ సుకాంత మజుందార్ స్పృహ తప్పి పడిపోయ గాయపడ్డారు. వెంటనే ఆయనను ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం కోల్‌కత్తాకు తరలించారు. సందేశ్‌కాలీలో టిఎంసి నేత షాజహాన్ షేక్, అతని అనుచరులు అక్కడి మహిళపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని గత కొన్ని రోజులుగా వారు మమతా బెనర్జీపై నిరసన వ్యక్తం చేస్తున్నారు.




## ప్రపంచంలోనే అతిపెద్ద ఎనర్జీ పార్క్ నుంచి విద్యుత్ ఉత్పత్తి

న్యూఢిల్లీ : ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ ఎనర్జీ పార్క్ నుండి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించినట్టు అదానీ గ్రీన్ ఎనర్జీ ప్రకటించింది. దీని ద్వారా 1.6 కోట్లకు పైగా ఇళ్లు వెలుగును చూస్తాయి. గుజరాత్‌లోని ఖవ్డాలో ఉన్న 551 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను కంపెనీ ప్రారంభించగా, ఈ ప్లాంట్ ద్వారా దాదాపు 15 వేల ఉద్యోగాలు వస్తాయని, 5.8 కోట్ల టన్నుల కర్బన ఉద్గారాలు కూడా తగ్గనున్నాయని కంపెనీ తెలిపింది. దీని ద్వారా నేషనల్ గ్రిడ్‌కు విద్యుత్తు సరఫరా అవుతుంది. ఈ ప్లాంట్‌తో 1.6 కోట్లకు పైగా ఇళ్లను వెలిగించవచ్చని కంపెనీ పేర్కొంది. అలాగే ఏటా 58 మిలియన్ టన్నుల కర్బన ఉద్గారాలను తగ్గించవచ్చు. ఈ ప్లాంట్ నుంచి 81 బిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చు. అదానీ గ్రీన్ ఎనర్జీ ప్రకారం, ఈ ప్లాంట్ పని కేవలం 12 నెలల్లో పూర్తయింది. కంపెనీకి చెందిన ఈ ప్లాంట్‌లో దాదాపు 8000 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ ప్లాంట్ దాదాపు 15,200 ఉద్యోగాలను సృష్టిస్తుందని కంపెనీ పేర్కొంది.




## రాజ్యసభకు సోనియా పోటీ చేయడంపై బీజేపీ విమర్శ

న్యూఢిల్లీ : మాజీ కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ రాజ్యసభకు పోటీ చేయడానికి నిర్ణయించుకోవడం "దూనుకుపోతున్న ఓటమిని అంగీకరించడమే"నని బీజేపీ బుధవారం వ్యాఖ్యానించింది. ఈమేరకు బీజేపీ ఐటి విభాగం అధినేత అమిత్ మాలవీయ తన ఎక్స్ ఖాతాలో వ్యాఖ్యానించారు. రాజస్థాన్ నుంచి రాజ్యసభ సభ్యత్వానికి సోనియా నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన తరువాత అమిత్ మాలవీయ ఈ వ్యాఖ్యలు చేశారు. అమేథీ , రాయ్‌బరేలీ లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్ ఓటమి పొందిన తరువాత గాంధీలు ఇప్పుడు తమ ప్రతి బలమైన స్థానాన్ని కోల్పోయారని అందుకే రాజ్యసభ మార్గాన్ని ఎంచుకున్నారని విమర్శించారు. ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీ 11 స్థానాలను కేటాయించినా, అక్కడ కాంగ్రెస్ ఖాళీ అవడం ఖాయమని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఐదు సార్లు లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించిన సోనియా ఇప్పుడు రాజ్యసభకు పోటీ చేయడం విశేషం.



## పాక్ నూతన ప్రధానిగా షెహబాజ్ షరీఫ్?

ఇస్లామాబాద్: పాకిస్తాన్ పార్లమెంట్ ఎన్నికల్లో ఏ పార్టీకి మెజారిటీ రాని నేపథ్యంలో సంకీర్ణ ప్రభుత్వానికి అడుగులు పడుతున్నాయి. పాకిస్తాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ తమ్ముడు షెహబాజ్ షరీఫ్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టనున్నారు. మంగళవారం రాత్రి సమావేశమైన ముస్లిం లీగ్-నవాజ్(పిఎంఎల్-ఎన్) ప్రధాని అభ్యర్థిగా పార్టీ అధినేత, మూడుసార్లు ప్రధానిగా పనిచేసిన నవాజ్ షరీఫ్‌కు బదులుగా అనూహ్యరీతిలో ఆయన సోదరుడు 72 ఏళ్ల షెహబాజ్ షరీఫ్‌ను నామినేట్ చేసింది. దీనికి ముందు పాకిస్తాన్ పీపుల్స్ పారీకి చెందిన ఆసిఫ్ అలీ జర్దారీ, ముత్తాహిదా ఖవామీ మూవ్‌మెంట్ పాకిస్తాన్‌కు చెందిన మఖ్బూల్ సిద్దిఖితో షెహబాజ్ పాకిస్తాన్ ముస్లిం లీగ్-లీఖ్వాయిద్‌కు చెందిన షుజాత్ హుస్సేన్ నివాసంలో సమావేశమై ప్రభుత్వ ఏర్పాటుపై ఒక నిర్ణయానికి వచ్చారు. పిఎంఎల్ఎన్‌కు మద్దతివ్వాలని జర్దారీ, బిలావల్(భుట్టో) నిర్ణయించినందుకు వారికి ధన్యవాదాలని షెహబాజ్ తెలిపారు. దేశ ప్రధాని మంత్రి పదవికి తన సోదరుడు, పార్టీ అధ్యక్షుడు షెహబాజ్ షరీఫ్‌ను పార్టీ అధినేత నవాజ్ షరీఫ్ నామినేట్ చేశారని పిఎంఎల్ఎన్ సమాచార కార్యదర్శి మారియుం ఔరంగజేబ్ తెలిపారు. పిఎంఎల్ఎన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మరియం నవాజ్‌ను పంజాబ్ ముఖ్యమంత్రి పదవికి నామినేట్ చేశారని ఆమె తెలిపారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో పిఎంఎల్ఎన్‌కు మద్దతివ్వాలని నిర్ణయించుకున్న ఇతర పార్టీలకు నవాజ్ షరీఫ్ ధన్యవాదాలు తెలిపారు.



# ఓయూలో మార్చి 27, 28 తేదీల్లో షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్: విసి రవీందర్ యాదవ్




హైదరాబాద్: ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగం మార్చి 27, 28 తేదీలలో జాతీయ స్థాయి షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు విసి రవీందర్ యాదవ్ తెలిపారు. 'జష్న్ ఏ సిన్మా' గా వ్యవహరించే ఈ ఫెస్టివల్‌కు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఓయూ పరిపాలనా భవనంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, ఆర్ట్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చింత గణేశ్, జర్నలిజం విభాగం హెడ్ డాక్టర్ టి. సతీశ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా యూజీ, పీజీ విద్యార్థులతో పాటు పరిశోధక విద్యార్థులు సైతం ఈ పోటీల్లో పాల్గొనవచ్చని వివరించారు. షార్ట్ ఫిలమ్స్ రూపొందించే విద్యార్థులకు తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం ఈ ఫెస్టివల్ లో దక్కుతుందని చెప్పారు. ఈ రెండు రోజుల భారీ ఈవెంట్ లో భాగంగా పోటీలు, వర్క్‌షాప్, ప్యానల్ డిస్కషన్స్ వంటివి నిర్వహిస్తామని పేర్కొన్నారు. త్వరలోనే రిజిస్ట్రేషన్లను ప్రారంభిస్తామన్నారు. ఇతర వివరాలకు jashnesainma@gmail.com మెయిల్లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ విష్ణుదేవ్, ప్రొఫెసర్ కృష్ణకుమార్, ప్రొఫెసర్ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్రలో ఆరు రాజ్యసభ స్థానాలు ఏకగ్రీవం

ముంబై: అధికార కూటమి, ప్రతిపక్ష కాంగ్రెస్‌కు అసెంబ్లీలో ఉన్న బలాబలాలను అంచనా వేసుకుంటే ఈ నెల 27న మహారాష్ట్రలో ఆరు రాజ్యసభ స్థానాలకు జరుగుతున్న ఎన్నికలు ఏక్రగ్రీవం కావచ్చని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ బవన్‌కులే అభిప్రాయపడ్డారు. అధికారంలో ఉన్నప్పటికీ 2022 మేలో జరిగిన రాజ్యసభ ఎన్నికలలో మహారాష్ట్ర వికాస్ అఘాడికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ప్రస్తుత ఎంపీల పదవీ కాలం ముగిసిపోతుండడంతో మహారాష్ట్ర నుంచి ఆరు రాజ్యసభ స్థానాలకు ఖాళీలు ఏర్పడనున్నాయి. మహారాష్ట్రలోని అధికార మహాయుతి కూటమిలో భాగస్వామ్య పక్షమైన బిజెపి మూడు స్థానాలకు కొత్త అభ్యర్థులను ప్రకటించింది. కాంగ్రెస్ నుంచి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్, మాజీ ఎమ్మెల్యే మేధా కులకర్ణి, ఆర్ఎస్ఎస్ కార్యకర్త అజిత్ గోప్‌చదేలను అభ్యర్థులుగా బిజెపి నామినేట్ చేసింది. బిజెపి మిత్రపక్షమైన ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన కాంగ్రెస్‌కు రాజీనామా చేసి తమ పార్టీలో చేరిన మాజీ ఎంపి మిలింద్ దేవరను అభ్యర్థిగా ప్రకటించింది. రాష్ట్ర మాజీ మంత్రి



చంద్రకాంత్ హండోరేను తమ అభ్యర్థిగా కాంగ్రెస్ ఎంపిక చేసింది. అయితే ఆరవ అభ్యర్థిగా సస్పెన్స్ ఇంకా కొనసాగుతోంది. అజిత్ పవార్ సారథ్యంలోని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సిపి) తన అభ్యర్థిని ఇప్పటి వరకు ప్రకటించలేదు.

## బిజెపిలో చేరిన లాల్ బహదూర్ శాస్త్రి మనవడు

లక్నో: మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి మనవడు విభాకర్ శాస్త్రి బుధవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరారు. ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు భూపేందర్ సింగ్, ఉప ముఖ్యమంత్రి బ్రజేష్ పాఠక్ సమక్షంలో ఆయన కాషాయ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను ఉద్దేశించి రాసిన లేఖలో విభాకర్ శాస్త్రి పేర్కొన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి కుమారుడు హరి కృష్ణ శాస్త్రి కుమారుడైన విభాకర్ శాస్త్రి గతంలో లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చెందారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఇటీవల కొంత కాలంగా వలసల పర్వం కొనసాగుతోంది. పార్టీకి చెందిన పలువురు నేతలు పార్టీని వీడుతున్నారు. రెండు రోజుల క్రితమే మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరారు. మిలింద్ దేవర, బాబా సిద్దిఖి, జ్యోతిరాదిత్య సింధియా, హిమంత బిశ్వ శర్మ, జితిన్ ప్రసాద్, ప్రియాంక చతుర్వేది, సుస్మితా దేవ్, ఆర్‌పిఎన్ సింగ్, బల్వీర్ షేర్‌గిల్ తదితరులు కాంగ్రెస్ పార్టీని వీడి వివిధ పార్టీలలో చేరారు. కాగా..విభాకర్ శాస్త్రి బిజెపిలో చేరడం సామాజిక కార్యకర్తలకు శుభ సందేహని ఉప ముఖ్యమంత్రి బ్రజేష్ పాఠక్ తెలిపారు. మాజీ ప్రధాని కుటుంబానికి చెందిన విభాకర్ శాస్త్రి బిజెపిలో చేరడం వల్ల




తమ పార్టీకి మంచి పరిణామమని ఆయన అన్నారు. విభాకర్ శాస్త్రి నిర్ణయాన్ని ఆయన మరో సోదరుడు సిద్ధార్థ్ నాథ్ సింగ్ స్వాగతించారు. సిద్ధార్థ్ నాథ్ ప్రస్తుతం అలహాబాద్ పశ్చిమ స్థానం నుంచి బిజెపి ఎమ్మెల్యేగా ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోడీకి చెందిన సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్ నినాదం కేంద్రం, రాష్ట్రాలలోని బిజెపి ప్రభుత్వాలకు మార్గదర్శకంగా పనిచేస్తోందని, ఈ నినాదం అందరినీ ఆకర్షిస్తోందని బిజెపిలో చేరిన అనంతరం విభాకర్ శాస్త్రి అన్నారు.

### ఎన్ఆర్ఐ జంట.. కవల పిల్లలు..

# అమెరికాలో అనుమానాస్పద మృతి

న్యూఢిల్లీ: అమెరికాలో ఉన్న భారతీయ కుటుంబం అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. కేరళకు చెందిన 42 ఏళ్ల ఆనంద్ సుజిత్ హెన్రీ, 40 ఏళ్ల అలిస్ ప్రియాంకా, వారి ఇద్దరు కవలలు నోహ, నైతాన్.. కాలిఫోర్నియాలోని అపార్ట్‌మెంట్‌లో మృతిచెందారు. ఆ కుటుంబానికి చెందిన బంధువు ఈ సమాచారాన్ని పోలీసులకు అందజేశారు. బాత్రూమ్‌లో పడి ఉన్న ఆనంద్, అలిస్ జంటకు తూటా గాయాలు ఉన్నాయి. ఇద్దరు పిల్లల మృతదేహాలను బెడ్‌రూమ్‌లో గుర్తించారు. అయితే ఏ కారణంగా వాళ్లు చనిపోయారన్న విషయం ఇంకా నిర్ధారణ కాలేదు. ఈ కేసులో పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు. ఆ ఇంట్లో నుంచి 9ఎంఎం పిస్తోల్‌ను, లోడ్ చేసిన మ్యాగ్జిన్‌ను రికవరీ చేశారు. బాత్రూమ్ నుంచి వాటిని సీజ్ చేశారు. 2020లోనే ఆ జంట ఇళ్లను 2 మిలియన్ల డాలర్లు పెట్టి కొనుగోలు చేశారు. మర్డర్-సూసైడ్ లాగా ఈ ఘటన కనిపిస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కేరళకు చెందిన ఆ కుటుంబం దాదాపు 9 ఏళ్ల నుంచి అమెరికాలోనే నివసిస్తున్నది. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా ఆనంద్, సీనియర్ అనలిస్టుగా అలిస్ పనిచేస్తున్నారు. రెండేళ్ల క్రితం న్యూజెర్సీ నుంచి సాన్ మాటియో



కౌంటీకి వాళ్లు వలసవచ్చారు. వాళ్లకు స్నేహపూర్వకమైన వ్యక్తులుగా గుర్తింపు ఉన్నది. 2016లో విడాకులు కోసం ఆనంద్ దరఖాస్తు చేసుకున్నట్లు కోర్టు రికార్డుల ద్వారా తెలుస్తోంది.

## ఈ ఏడాది భారీ వర్షాలు!

హైదరాబాద్: దేశంలో వ్యవసాయరంగానికి ప్రత్యేకించి రైతులకు భారత వాతావరణ శాఖ శుభవార్త తెలిపింది. ఈ ఏడాది భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. నైరుతి రుతుపనాలు దేశంలోకి సకాలంలో ప్రవేశించటంతోపాటు సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. జూన్‌సెప్టెంబర్ మధ్య కాలంలో భారి వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. పసిఫిక్ మహాసముద్రంలో కొనసాగుతున్న ఎల్‌నినో బలహీనపడుతోందని , జూన్ నాటికి ఇది పూర్తిగా క్షీణిస్తుందని తెలిపింది. దీంతో ఈ ఏడాది కంటే వచ్చే సీజన్‌లో మెరుగైన వర్షాలు పడతాయని వెల్లడించింది. ఈ వేసవిలో ఎండలు మండిపోతాయని ఐఎండి పేర్కొంది.

**రాష్ట్రంలో పొడివాతావరణం:**

రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకూ రాష్ట్రంలో వాతావరణం పొడిగా ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.కింది స్థాయిలో గాలులు ఆగ్నేయ , దక్షిణ దిశల నుండి తెలంగాణ రాష్ట్రంవైపునకు వీస్తున్నట్టు తెలిపింది.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com